# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 290 | గురువారం | 20 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in




## రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే ఎస్సీ వర్గీకరణ..

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గీకరణ.. మాదిగల న్యాయమైన హక్కు అని తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో వర్గీకరణ కోసం అధ్యయనం చేశామని అన్నారు. బుధవారం ఎస్సీ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేసినందుకు కాంగ్రెస్, రాహుల్ గాంధీలను మాదిగలు అభినందించాలని చెప్పారు. భవిష్యత్‌లో న్యాయపరమైన చిక్కులు రాకుండా.. వన్‌మెన్ కమిషన్ వేశామని గుర్తుచేశారు. 199 పేజీలతో ఓ నివేదికను కమిషన్ ఇచ్చిందని అన్నారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించారని తెలిపారు. వర్గీకరణ..ఎవరికీ వ్యతిరేకం కాదు.. మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.జెడ్పీటీషన్ నుంచి సీఎం వరకు.. మాదిగలు అభిమానించారు.. ఆదరించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గతంలో వర్గీకరణపై తాను అసెంబ్లీలో ప్రశ్నిస్తే.. తనను సభ నుంచి బయటకు పంపించారని గుర్తుచేశారు. వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలంగా తమ ప్రభుత్వం వాదన వినిపించడంతోనే సాధ్యమైందని ఉద్ఘాటిం చారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తనకు మంచి మిత్రుడని.. ఆయన అంటే తనకు ఎంతో అభిమానమని తెలిపారు. మంద కృష్ణకు తనపై కంటే కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలపై అభిమానం పెంచుకున్నారని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ వర్గీకరణ జరగలేదు.. మందకృష్ణ ఈ విషయం గుర్తించుకోవాలని అన్నారు. వర్గీకరణ తేల్చేవరకు కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.మాదిగ బిడ్డను ఓయూకు, బాసర ఐఐటీకి వీసీలుగా తాము నియమించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఏది ఏమైనా సరే అనే తమ ప్రభుత్వం వర్గీకరణ చేసిందని చెప్పారు. అవకాశం వచ్చిన దానిని మీరు ఉపయోగించుకోండి. పది మందికి సహాయం చేసేలా పనిచేయాలని సూచించారు. అప్పుడే మరో పదిమందికి అవకాశాలు వస్తాయన్నారు. తాను సీఎంగా ఉన్నంత వరకు మీవాడే ఉన్నారనుకోవాలని చెప్పారు. తాను కేవలం పేరు మాత్రమే కోరుకుంటానని తెలిపారు. ఈ ప్రభుత్వం మీదే.. మీ సంక్షేమం, అభివృద్ధికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించండి.. ప్రభుత్వం అండగా ఉంటుందని మాటిచ్చారు. రాహుల్‌గాంధీ కోసం ఒక భారీ బహిరంగ సభ పెట్టాలని కోరారు. విజయోత్సవ సభ పెట్టండి..అభినందనలు చెప్పాలని అన్నారు. గాంధీ కుటుంబం మీ నుంచి కోరుకునేది అభినందనలు మాత్రమేనని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



# తెలంగాణ బడ్జెట్ రూ. 3,04,965 కోట్లు

- 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను వార్షిక బడ్జెట్
- బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క
- పటిష్ట దేశంగా చూడాలని అంబేద్కర్ ఆశయం..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

2025-26 వార్షిక బడ్జెట్‌ను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసన సభలో ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా పేర్కొన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయ శాఖకు 24,439 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1674 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.5734 కోట్ల చొప్పున కేటాయించారు. కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే పూర్తి స్థాయి బడ్జెట్ కావడం విశేషం. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇది మూడో బడ్జెట్ ప్రసంగం. ఈ సందర్భంగా ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా, పారదర్శకత, జవాబుదారీ తనంతో సాగుతున్న మా ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెడు న్నామని భట్టి విక్రమార్క చెప్పారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో రంగరించి జోడుగుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతమయ్యామన్నారు. భారతదేశాన్ని రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం అమలుచేసే పటిష్ట దేశంగా చూడాలని అంబేద్కర్ నొక్కిచెప్పారన్నారు. రాజ్యాంగ నిర్మాత సూచించిన నైతిక విలువను పాటిస్తూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు.

- తెలంగాణ బడ్జెట్- రూ.3,04,965 కోట్లు
- రెవెన్యూ వ్యయం- రూ.2,26,982 కోట్లు
- మూలధన వ్యయం- రూ.36,504 కోట్లు
- వ్యవసాయ శాఖ- 24,439 కోట్లు
- పశుసంవర్ధక శాఖ- రూ.1674 కోట్లు
- పౌరసరఫరాల శాఖ- రూ.5734 కోట్ల
- విద్యారంగం- రూ.23,108 కోట్లు
- కార్మిక శాఖ- రూ.900 కోట్లు
- పంచాయతీరాజ్- రూ.31,605 కోట్లు
- మహిళా శిశుసంక్షేమ శాఖ- రూ.2,862 కోట్లు
- ఎస్సీ సంక్షేమం- రూ.40,232 కోట్లు
- ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు
- బీసీ సంక్షేమం- రూ.11,405 కోట్లు
- మైనారిటీ సంక్షేమం- రూ.3,591 కోట్లు
- ఐటీ శాఖ- రూ.7,704 కోట్లు
- వైద్య ఆరోగ్యశాఖ- రూ.12,393 కోట్లు
- విద్యుత్ శాఖ- రూ.21,221 కోట్లు
- హెచ్ సిటీ డెవలప్మెంట్- రూ.150 కోట్లు
- మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ- రూ.17,677 కోట్లు
- నీటి పారుదల శాఖ- రూ.23,373 కోట్లు
- రోడ్లు భవనాల శాఖ- రూ.5,907 కోట్లు
- పర్యాటకశాఖ- రూ.775 కోట్లు
  క్రీడా శాఖ- రూ.465 కోట్లు
- ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్మెంట్- రూ.1,023 కోట్లు
- దేవాదాయశాఖ- రూ.190 కోట్లు
  హెూంశాఖ- రూ.10,188 కోట్లు

## వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవు.!

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**



ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవని కేంద్ర మంత్రి జిత్రేందర్ సింగ్ బుధవారం వెల్లడించారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఉద్యోగుల పదవీ విరమణతో ఉత్పన్నమయ్యే ఖాళీలను భర్తీ చేసే విధానం ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసులో మార్పులు చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు.. సంస్థలు పదవీ విరమణ వయసులో మార్పులు చేయాలని కోరారా? అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. జాతీయ మండలి (జాయింట్ కన్సల్టేటివ్ మెకానిజం) సిబ్బంది వైపు నుంచి ఎలాంటి అధికారిక ప్రతిపాదన రాలేదన్నారు. కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు వివరాలు, పదవీ విరమణ వయసు తేడాలకు కారణాలను వివరించాలని కోరగా.. ఈ విషయం రాష్ట్రాల పరిధిలో ఉంటుందని.. అలాంటి డేటా ఏదీ కేంద్రం ఉండదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. గత కొద్దిరోజుల కిందట కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచనుందని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబం ధించిన వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఈ వార్తలను కేంద్రం ఖండించింది. పదవీ విరమణ వయసును పెంచనున్నారని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఖాళీగా ఉన్న పోస్టులను సమయానుకూలంగా భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వలోని మంత్రిత్వ శాఖలు, ఆయా విభాగాలను ఆదేశిస్తున్నట్లు చెప్పింది.

## ఎవరికి నచ్చినా నచ్చకపోయినా టారిఫ్‌ల విధింపు వాస్తవమే ..?



**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**

విదేశాలపై టారిఫ్‌లు, ఆంక్షల విధింపునకు సంబంధించి కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరికి నచ్చినా నచ్చ కపోయినా ఆ నిర్ణయాలు నిజమేనని చెప్పారు. శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న రైసీ నా డైలాగ్ - 2025లో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ దేశాలపై సుంకాలు విధిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వాణిజ్య పరిమితులు, టారిఫ్‌లు, ఆంక్షలు వంటి వాటికి భారత విదేశాంగ విధానంలో చోటుందా..? అని కేంద్ర మంత్రికి ప్రశ్న ఎదురైంది. దానికి బదులిస్తూ.. 'మీరు నమ్మినా నమ్మకపోయినా.. సుంకాలు, ఆంక్షలు అనేవి వాస్తవ అంశాలు. దేశాలు వాటిని అమలుచేస్తున్నాయి. నిజానికి గత దశాబ్దాన్ని గమనించినట్లయితే.. గొప్ప ఆయుధీకరణను చూశాం. ఆర్థిక ప్రవాహం, ఇంధన సరఫరా, సాంకేతికత బదిలీ పెరగడం చూశాం. ఇదే ప్రపంచంలో జరుగుతున్న వాస్తవం. ఓ దేశం సమగ్ర జాతీయశక్తిగా ఎదిగే పోరాటానికి వ్యాపార, వాణిజ్య సంబంధాలు ముఖ్యమైన సహకారాన్ని అందిస్తాయి. అందుకే వాణిజ్య, వ్యాపార సంబంధాల కోసం దేశాలు పోటీపడుతున్నాయి.' అన్నారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ సంబంధాలను జైశంకర్ ప్రస్తావించారు. దశాబ్దం క్రితంతో పోలిస్తే నేడు అంతర్జాతీయ సంబంధాల్లో నియంతృత్వ ధోరణి తగ్గిందనే భావిస్తున్నానని అన్నారు. నేడు చాలా వరకు విభజన రేఖలు చెరిగిపోయాయని కేంద్రమంత్రి అభిప్రాయపడ్డారు. భారత్‌పై అమెరికా సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చిన నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.భారత్

■ మిగతా 4లో..

## కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదం



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శిం చారు. ఈ విషయం ఇవాళ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వా రా స్పష్టంగా కనబడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్ర ఆర్థిక చోదక శక్తి హైదరాబాద్ మహాన రగం.. ఇవాళ ఈ నగరం అధ్వాన్నంగా మారింది. పెండింగ్ ప్రాజెక్టులు పెండింగ్‌గా మిగిలిపోయాయి. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ మంత్రి. నగరంలో చేపట్టిన 42 ఫ్లై ఓవర్లకు గానూ 36 పూర్తి చేశాం. మిగతా 6 పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం రేవంత్ రెడ్డిది. ప్రభుత్వ హాస్పిటల్‌ను విధ్వంసం చేశారు. హాస్పిటల్స్‌లో ముందులు దొరకని పరిస్థితి నెలకొందని కేటీఆర్ ధ్వజమె త్తారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ ప్రభుత్వం. ఆర్థిక వ్యవస్థ పేకమేడలాగా కుప్పకూలుతుంది. కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదం.. ఇది బడ్జెట్ ద్వారా స్పష్టంగా కనబడుతుంది. పెద్ద పెద్ద డైలాగులు ట్రిలియన్ డాలర్ చేస్తరట.. ట్రిలియన్ డాలర్ అంటే ఎన్ని సున్నాలున్నాయో కూడా తెలియదు ఈ సన్నాసులకు.. ఎవరో చెబితే వీళ్లు చదివా రు తప్ప వీళ్లకు ఉన్నదాన్ని కాపాడే పరిస్థితి లేదు. ట్రిలియన్ డాలర్లకు ఆర్థిక వ్యవస్థ చేసుడు కాదు.. ట్రిలియన్ డాలర్లకు అప్పుజేసే పరిస్థితి కనిపిస్తుంది. పదేండ్లలో కేసీఆర్ 4 లక్షల 17 వేల కోట్లు అప్పుజేస్తే కాంగ్రెస్ పార్టీ కారు కూతలు కోసింది.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒకటే ఏడాదిలో ఒక లక్షా 60 వేల కోట్లు అప్పు చేసింది ఇది వాస్తవ మని రేవంత్ ఒప్పుకున్నారు అని కేటీఆర్ తెలిపారు.వీరిది 20 శాతం కమీషన్ పాలన.. దేశానికి సిగ్గుచేటు పాలన.. ఇది ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదు. ఆరు గ్యారెంటీలను గోవిందా అనిపించి ఢిల్లీకి మూటుల పంపే బడ్జెట్ అని ఆరోపించారు. మీ మొదటి ప్రాధాన్యత వ్యవసాయం కాదు.. ఢిల్లీకి మూటలు పంపడం మీ ప్రాధాన్యత అని అర్థమైంది. రుణమాఫీ చేశామని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలోని ఏ

■ మిగతా 4లో..



## సునీతా విలియమ్స్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు

-మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకొని భూమిమీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ కు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అంతరిక్ష పరిశోధన రంగంలో విశేష సేవలు అందించిన సునీతా విలియమ్స్ ధైర్య సాహసాలు, అంతరిక్ష ప్రయోగాల్లో వారు చూపించిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనలో మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనమని నామ నాగేశ్వరరావు అన్నారు. సునీతా విలియమ్స్ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తారని సైన్స్ మరియు స్పేస్ టెక్నాలజీ అభివృద్ధికి ఇది స్ఫూర్తిదాయకమని అభిప్రాయ పడ్డారు. సునీతా విలియమ్స్ సాధించిన ఘనత ప్రపంచ వ్యాప్తంగా పరిశోధకులకు, వ్యోమగాములకు, యువతకు గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

-స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగానే ప్రజాస్వామ్యం లభించింది
-మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశం
-కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్









**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమే పార్లమెంట్ వ్యవస్థ అన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ దాదాపు 150 సంవత్సరాలకు పైగా చేసిన పోరాట ఫలితంగా వచ్చిందని, దాదాపు 5 నుంచి 6 కోట్ల మంది ప్రాణాలను అర్పించి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు నిస్వార్థంగా కృషి చేసిన భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లప్పుడూ గుర్తుంచుకొని మనస్సులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశమేనని అన్నారు. జీవన విధానంలో యవ్వనం చాలా ముఖ్యమైనదని, గత జనరేషన్ కంటే ప్రస్తుత యువతకు జ్ఞానాన్ని పెంచుకునేందుకు మంచి అవకాశం లభించిందని అన్నారు. మనకు ఉన్న పరిజ్ఞానాన్ని మంచి మార్గాల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న చదువు, సంపదను ఉపయోగించి సమాజ ంలో మరో నలుగురికి సహాయం చేయాలని అన్నారు. మనం మాట్లాడే అంశాలను తప్పనిసరిగా పాటించాలని, వాస్తవాలను మాట్లాడటం నేర్చుకుంటేనే సమాజంలో మనకు విలువ ఉంటుందని అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కూడా నేడు అధికంగా వివక్ష ఉంటుందని అన్నారు. అమెరికాలో నేటికి నల్ల జాతీయులకు హక్కులు లభించడం లేదని, మన భారత దేశంలో మాత్రమే అందరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు.విభిన్నమైన సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ నేడు దృఢంగా ప్రపంచం ముందు నిలబడిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఆలోచనలు, దేశం పట్ల వారి నిబద్ధత, వివిధ రంగాలలో వారు రూపొందించే పాలసీలను అర్థం చేసుకొని ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలకు భద్రత, మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై చర్చలు జరగాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల అఫిడవిట్, క్రిమినల్ కేసులు, ఆస్తుల వివరాలను ఆన్ లైన్‌లో పెట్టడం జరుగుతుందని, యువత వీటిని తప్పని సరిగా పరిశీలించి తమ నాయకున్ని ఎంపిక చేయాలని అన్నారు. దేశంలో మనం కోరుకున్న మార్పు సాధ్యం కావాలంటే మనం ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రాణాలు పణంగా పెట్టి ప్రజాస్వామ్యం తెచ్చుకున్నామని, ఇటువంటి దేశాన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. మనం నమ్మిన సిద్ధాంతం ఇతరులతో చర్చించాలని అన్నారు. వాస్తవాలకు అనుగుణంగా అభిప్రాయాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. జీవితంలో మనం ఇతరుల కోసం ఏం చేస్తామనే దానిపై మనకు విలువ ఉంటుందని అన్నారు. ప్రపంచానికే మార్గదర్శకంగా ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు, శ్రీ కవితా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కోట అప్పి రెడ్డి, జిల్లా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రావు, ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వనజ, ఎన్.వై.కె. కో ఆర్డినేటర్ భాను చందర్, జ్యూరీ మెంబర్లు ఆర్. సీతారామారావు, కొండపల్లి శ్రీరామ్, పి దినేష్, డాక్టర్ కె. రవి కుమార్, విద్యార్థులు, అధికారులు,ు పాల్గొన్నారు.

# 'డబుల్ బెడ్రూం'లలో మండల జర్నలిస్టులకు ప్రాధాన్యం

- టీడబ్ల్యూజేఎఫ్ వినతితో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ
- ఇండ్ల స్థలాలు లేని చోట 'బెడ్రూంలు' ఇచ్చేందుకు కృషి
- మంచి సూచనని ఫెడరేషన్ నేతలకు కలెక్టర్ అభినందనలు
- నేటి నుంచి జర్నలిస్టుల కోసం రేషన్ కార్డుల డ్రైవ్
- కలెక్టరేట్ మీసేవ కేంద్రం ద్వారా అప్లికేషన్స్ : అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:** జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్మించి ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూంలను ఆయా మండలాల్లోని జర్నలిస్టులకు కేటాయించాల్సిందిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) చేసిన విజ్ఞప్తికి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సానుకూలంగా స్పందించారు. మంచి సూచన చేశారంటూ ఫెడరేషన్ నేతలను అభినందించారు. కొణిజర్ల మండలం తనికెళ్ల ఉన్నత పాఠశాల సందర్శనకు బుధవారం వెళ్లిన కలెక్టర్ ను టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరు కూడా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారే కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరారు. మండలాల్లో ఇండ్ల స్థలాలు అందుబాటులో ఉంటే వాటిని కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్రూంలను జర్నలిస్టులకు కేటాయించాలని విజ్ఞప్తి చేయడంతో కలెక్టర్ స్పందించారు. చాలా మంచి సూచన.. కచ్చితంగా ఈ దిశగా ఆలోచన చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని వివిధ మండలాల్లో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్రూంల వివరాలను కలెక్టర్ కు వినతి పత్రంతో పాటు సమర్పించడంతో ఇండ్ల స్థలాలు అందుబాటులో లేని చోట డబుల్ బెడ్రూంల కేటాయింపుల్లో జర్నలిస్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లాకు 8,956 ఇండ్లు మంజూరు అయ్యాయని, 7,229 టెండర్ల కేటాయింపు కాగా 6,107 నిర్మాణాలు పూర్తయ్యాయని, 5,581 ఇండ్లు కేటాయించగా... ఇంకా 655 నిర్మాణ దశలో ఉన్నాయని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు వివరించారు. వీటితో పాటు నిర్మాణం పూర్తయిన 526 ఇండ్లు, 467 టెండర్లు పూర్తయి ఇండ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సి ఉందని వీటన్నింటిలోనూ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరడంతో కలెక్టర్ అంగీకరించారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, స్వేచ్ఛ సాగర్, సుభాన్, రవి, శరత్ తదితరులు ఉన్నారు.

**నేటి నుంచి జర్నలిస్టుల కోసం రేషన్ కార్డుల డ్రైవ్**

టీడబ్ల్యూజేఎఫ్ నేతల విజ్ఞప్తి మేరకు గురువారం నుంచి జర్నలిస్టుల రేషన్ కార్డుల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కలెక్టరేట్‌లో బుధవారం తనను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ ఐడీవోసీ (కలెక్టరేట్) మీసేవ కేంద్రం ద్వారా జర్నలిస్టులు గురు, శుక్ర, శనివారాల్లో అప్లికేషన్ చేసుకుంటే వెంటనే ఆ దరఖాస్తులను పరిశీలించి రేషన్ కార్డు ఇచ్చేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఆన్ లైన్ అయిన వెంటనే తహశీల్దారు, డీఎస్ వో జాప్యం లేకుండా అప్రూవ్ చేసేలా చూస్తామన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి అప్లికేషన్ చేయాల్సిన అవసరం లేదని సూచించారు. మీ సేవ కేంద్రాల అక్ నాలెడ్జ్మెంట్ తీసుకు వస్తే వెంటనే రేషన్ కార్డు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. చేర్పులు, మార్పుల వంటివి ఉంటే కూడా అప్లికేషన్ చేసుకోవచ్చని సంబంధిత చర్యలనూ వెంటనే చేపడుతామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్‌ను కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, సీవీఆర్ శ్రీనివాస్, మాధవరావు, కూరాకుల గోపీ, రవికిరణ్, స్వేచ్ఛ సాగర్, సుభాన్, మధుసూదన్, నాగేశ్వరరావు, కిరణ్, గణేష్, రవి, శరత్ ఉన్నారు.





# కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

- పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షకు కావలసిన సామాగ్రిని పంపిణీ.
- ఉమ్మడి శివ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో పుట్టి, తన విద్యాభ్యాసం మొత్తం నాగులవంచలో పూర్తిచేసి ఉపాధ్యాయుల సహకారంతో ఉన్నత చదువులు చదువుకొని అమెరికాలో సాఫ్ట్వేర్‌గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ ఈనాటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నటు వంటి ఉమ్మడి శివ తన చదువుకున్న విద్యాలయాలను మర్చిపోకుండా ఉంటూ అప్పుడప్పుడు పాఠశాలలను సందర్శిస్తూ ఉండేవాడు. అంతే కాకుండా మానవ దృక్పథాలను అలవర్చుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉండేవాడు. అదేవిధంగా ఈ సంవత్సరం శ్రీ గ్లోబల్ హై స్కూల్ నాగులవంచలో చదువుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షకు కావలసిన సామాగ్రిని పంపిణీ చేశారు. ఉమ్మడి శివ మాట్లాడుతూ.. కష్టపడి కాదు ప్రతి ఒక్కళ్ళు ఇష్టపడే చదవాలి, విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల మేనేజ్మెంట్ ఇనుకుల దివాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వాహిని మేడం, పాఠశాల ప్రిన్సిపాల్ రామారావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి మాదిగ జాతి రుణపడి ఉంది

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వేల్పుల మురళి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ మాదిగ జాతి కి సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని చెప్పిన మాట ప్రకారం ఇచ్చిన హామీని నెరవేరు స్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ జాతి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో భాగంగా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి కోర్టు తీర్పు వచ్చిన రోజే అసెంబ్లీలో ప్రకటించి వెనువెంటనే క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి వారి యొక్క సూచనలు మేరకు ఏకసభ్య కమిషన్ను నియమించి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు తీసుకోవలసిన చర్యలు అన్నీ తీసుకుని అసెంబ్లీలో వర్గీకరణపై చర్చ చేసి క్యాబినెట్ సమావే శంలో ఆమోదింపజేసి మాదిగలకు న్యాయం చేయాలని ఉద్దే శంతో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని తెలి యజేశారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఎస్సీ వర్గీకరణ విషయంలో కీలక పాత్ర పోషించిన మాదిగ అమరవీరుల కుటుంబాలకు కూడా ప్రత్యేకంగా తన సొంత ఖర్చులతో సహాయం చేసిన దామోదర రాజా నరసింహ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో జనాభా దామాషా ప్రకారం విద్య ఉద్యోగ రంగాలలోనే కాక చట్టసభలు మరియు నామినేటెడ్ పదవుల్లో కూడా మాదిగ జాతికి న్యాయం జరుగుతుందని గత 45 సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాలో జరిగిన అన్యాయం తొలగిపోయి జనాభా దామాషా ప్రకారం అన్ని పదవుల్లోనూ మాదిగలకు వాటా లభిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వేల్పుల మురళిమాదిగ ఖమ్మం జిల్లా మాదిగ జాతి తరపున కృతజ్ఞతాభివందనాలు తెలియజేసినారు.

# ఘనంగా జరుపుకున్న మల్లు స్వరాజ్యం వర్ధంతి

-తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరనారి మల్లుజాజిరి జ్యోతి
-ఐద్వా మండల కార్యదర్శి.




**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు అమరజీవి మల్లు స్వరాజ్యం మూడోవ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణంలో ఐద్వా రూరల్ కమిటి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ముందుగా మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.మండల ఐద్వా కార్యదర్శి జాజిరి జ్యోతి మాట్లాడుతూ.. నాడు తెలంగాణ విముక్తి కోసం నైజాం కు,రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన వీర వనిత మల్లు స్వరాజ్యం అని అన్నారు.నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయడమే మల్లు కు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి ఈశ్వరి,రెబ్బా ఝాన్సీ,కాసిన తులసి,షేక్ మైమునా,దండు నాగలక్ష్మి పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలపడంపై హర్షం

**-కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గట్టు దయాకర్**

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర క్యాబినెట్ ఏకీగ్రీవంగా ఆమోదం తెలపడంతో... పెద్ద మందడి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గట్టు దయాకర్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఒక ప్రకటనలో గట్టు దయాకర్ మాట్లాడుతూ...గత 30 సంవత్సరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కు నోచుకోకుండా విద్య, ఆర్థిక, ఉద్యోగ ,రాజకీయ రంగాలలో వెనుకబడిందని అన్నారు. మాదిగల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవే ళలా అండగా నిలబడిందని అన్నారు. గతంలో ఎస్సీలు పూరి గుడిసెల్లో నివాసం ఉండే వారు వారికి పక్కా ఇల్లు కట్టించాలని ఉద్దేశంతో ఆనాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఎస్సీ వాడలలో ఇందిరమ్మ ఇండ్లు కట్టించి అండగా నిలబడిందని అన్నారు.



ఎస్సీలకు భూమిలేని నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎక్కువమందికి భూములను ఇచ్చి వారికి వెన్ను దన్నుగా నిలబడిందని అన్నారు. ఎస్సీ కులస్తులు ఆర్థికంగా ఎదగడానికి ఎస్సీ కార్పొరేషన్ లోన్లు ఇచ్చి వారికి ఆర్థిక బలోపేతానికి దోహదం చేసిందని అన్నారు. ప్రస్తుత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గారు కూడా ఒక దళితుడే అని గుర్తు చేశారు. భారతదేశ అత్యున్నతమైన న్యాయ స్థానం సుప్రీంకోర్టు2024 ఆగస్టు ఒకటో తేదీన ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడ్ ఏడు మంది జడ్జీల బృందం అవసరం ఉన్న రాష్ట్రాలలో భారత రాజ్యాంగం కేటాయించిన పదవి శాతం రిజర్వేషన్ జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్ ఇవ్వాలని తీర్పునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన గంటన్నర లోపలనే సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ తెలియజేయడంతో ఉన్నత అధికారులతో లాయర్లతో సమావేశం నిర్వహించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో క్యాబినెట్ అలాగే అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం జరిగిందని రేవంత్ రెడ్డికి మాదిగ జాతి ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కావడం గర్వ కారణమని హర్షం వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వం త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్ లో ఎస్సీ రిజర్వేషన్ అమలు చేస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కు కృషి చేసినందుకు కృతజ్ఞతగా తెలంగాణ రాష్ట్రంలో త్వరలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో,జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పెద్ద బహిరంగ సభ నిర్వహిస్తామని గట్టు దయాకర్ తెలిపారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బిఎన్ ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరి క్ సురక్షా సంహిత) అమలులో వుంటుం దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధ వారం ఓ ప్రకటనలో తెలిపారు. 97 పరీ క్షా కేంద్రాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభ లు, సమా వేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివే యాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముంద స్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘా ల నాయకులు పోలీసులకు సహకరించా లని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసు లు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లుతెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసే ందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపా రు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపర మైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## సర్వజ్ఞ విద్యార్థిని రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో ప్రథమ స్థానం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థిని వి. రుషిక రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో మొదటి స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. రాయల్ డ్యాన్స్ అకాడమీ వారు నిర్వహించిన 'కిరణ్ రాయల్ రాజు ఈవెంట్'లో రుషిక తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో న్యాయ నిర్ణేతలను ఆకట్టుకుంది. ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో మార్చి 9న జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు. అయినా రుషిక తన ప్రతిభతో అందరినీ అలరించి ప్రథమ బహుమతిని గెలుచుకుంది. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ రుషికను అభినందించి బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రుషిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు."రుషిక చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభ కనబరచడం మా పాఠశాలకు ఎంతో గర్వకారణం. ఆమె నృత్యం పట్ల చూపిన అంకితభావం, సాధన అద్భుతం. రుషిక భవిష్యత్తులో గొప్ప నృత్యకారిణిగా ఎదగాలని, మా పాఠశాల పేరును మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఆకాంక్షిస్తున్నాను. ఆమెకు మా పాఠశాల తరపున పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది." అనంతరం పాఠశాల డైరెక్టర్ కె. నీలిమ మాట్లాడుతూ, "రుషిక తన నృత్యంతో అందరినీ మంత్రముగ్ధులను చేసింది. రుషిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని హృదయపూర్వకంగా అభినందించారు. రుషిక తల్లిదండ్రులు కూడా తమ కుమార్తె విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రుషిక నృత్యం పట్ల ఎంతో ఆసక్తి కనబరుస్తుందని, భవిష్యత్తులో మంచి నృత్యకారిణిగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## మైనారిటీ గురుకుల బాలికల 2లో విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల 2 పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యా డ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ రిజినల్ ఆర్గనెజర్ హఫ్సా మేహ్వీన్ మాట్లాడుతూ విద్యార్థినులు మంచిగా చదివి , పరీక్షలో మాంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు . ఈ సమయంలో ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా ధైర్యంగా ఉండి పరీక్షలు రాయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు, తెలంగాణ మైనారిటీ పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. అసిస్టెంట్ రిజినల్ ఆర్గనెజర్ ఖదీజా తుల కుబ్రా మాట్లాడుతూ పిల్లలు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, అదేవిధంగా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షల మెలుకువలు తెలియజేశారు.అనంతరం మైనారిటీ గురుకుల బాలికల పాంశాల ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరిక్ష ప్యాడ్స్ అందించినందుకు గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ శాఖ ను అభినందించారు ఈ కార్యక్రమంలో క్లాస్ టీచర్ రేష్మా, డిప్యూటీ వార్డెన్ ఆయిషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి బడ్జెట్



**-మడిపల్లి భాస్కర్ గౌడ్**

**- ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

బుధవారం జరిగిన శాసనసభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై మడిపల్లి భాస్కర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవనానికి పునాది వేసిందని ఆనందించారు..రాష్ట్రాన్ని పునర్నించుకోవడంపై దృష్టి పెట్టారని అందుకే డాంబికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందిం చారని పేర్కొన్నారు..ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ శాఖ కు 24,438 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ కు 21,221 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రు 23000 కోట్లు,రాజీవ్ విద్య వికాస్ నికి రు 6000 వేల కోట్లు, ఎస్ సీ, ఎస్ టీ, బిసిల సంక్షేమనికి ,పెద్ద యెత్తున నిధులు కేటాయించిన ప్రభుత్వం,6 గ్యారంటీల అమలుకు పద్దులో అధిక మొత్తం కేటాయించారన్నారు..అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రూపదిద్దుతుందని తెలిపారు.. అందుకే విద్య వైద్యం వ్యవసాయ సాగునీటి రంగాల అభ్యున్నతి సంక్షేమ అభివృద్ధిని సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుందని వివరించారు.. పథకాల అమలు ద్వారా ప్రజలకు మరింత మెరుగైన జీవితాన్ని అందించాలని తపన ఈ బడ్జెట్లో కళ్లకు కడుతుందని అభివర్ణించారు..తెలంగాణ అభివృద్ధి ప్రక్రియలో గణనీయంగా దోహదపడుతున్న బడ్జెట్ అభివృద్ధికి సంక్షేమానికి మధ్య సమతూకం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు..గత పదేళ్లుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బిఆర్ఎస్ హయంలో నాశనం చేశారని ఆరోపించారు.

## హక్కుల కోసం పోరాడిన సంగయ్య ధన్యజీవి

**- 9వ వర్ధంతి సభలో బాగం**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**






తుది శ్వాసవరకు కార్మికుల హక్కుల కోసం పోరాడిన మేకల సంగయ్య ధన్యజీవి అని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఖమ్మం నగరంతోపాటు జిల్లా వ్యాపితంగా కార్మికులను సమీకరించి వివిధ వర్గాలకు సంబంధించిన సంఘాలను ఏర్పాటు చేసి సంఘాల సంగయ్యగా పేరొందారన్నారు. మేకల సంగయ్య 9వ వర్ధంతి సందర్భంగా గిరిప్రసాద్భవన్లో సంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగిన సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వామ పక్ష ఉద్యమాలలో పనిచేశారని తుది శ్వాస వరకు తను నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి పనిచేశారన్నారు. తొలుత సాయుధ పోరాటంలో పనిచేసిన తరువాత భారత కమ్యూనిస్టుపార్టీలో చేరి పార్టీ విస్తృతికి కృషి చేశారన్నారు. సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులుగా, పట్టణ కార్యదర్శి, ఎ.ఐ.టి.యు.సి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సుదీర్ఘకాలం సేవలందించారన్నారు. సంగయ్య ఆశయ సాధనకు పునరంకితం కావాలని హేమంతరావు పిలుపునిచ్చారు. పాలకవర్గం తీరు మారుతున్న సామాజిక పరిస్థితుల్లో కమ్యూనిస్టుల అవసరాన్ని పెంచుతున్నాయన్నారు. వర్గ చైతన్యం కోసం తీవ్రమైన కృషి జరగాలని హేమంతరావు కోరారు. ఆర్థిక అంతరాలు పేదల జీవనోపాధికి సవాళ్ మారడమే కాకుండా భవిష్యత్లో ఆశాంతికి కారణమవుతాయని హేమంతరావు హెచ్చరించారు. కమ్యూనిస్టుల పోరాటాలే దేశంలో సంక్షేమ పథకాల అమలు హక్కుల సాధనకు కారణమయ్యాయని హేమంతరావు తెలిపారు. అమరుల వారసత్వాన్ని కొనసాగిస్తూ భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు. సభలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, శింగునర్సింహారావు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితిసభ్యులు ఎస్.కె. గోవిందరావు, కొండపర్తి గోవిందరావు, మేకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘటనపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ కమిషన్

**- రాయచోటి మత ఘర్షణ ఘటనపై స్పందించిన ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీస్ కమిషన్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

అద్వకేట్ సాదిక్ షేక్ అభ్యర్థన పై రాయచోటి మత ఘర్షణ ఘటన గురించి ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీస్ కమిషన్, చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్, డిజిపి, డిఐజి, కలెక్టర్, తదితరులు 11 రోజుల్లో గా ఘటన పై పూర్తి రిపోర్ట్ పొందుపరుస్తు దోషులను శిక్షించడానికి, మత సామరస్యానికి తీసుకుంటున్న చర్యలు నిష్పక్షపాత విచారణ ఆర్ఎస్ఎస్ విహెచ్పి సంస్థల పేరు ఎఫ్ఐ ఆర్లో నమోదు అవడంపై వారి పాత్ర శాంతి నెలకొల్పడానికి, తీసుకుంటున్న చర్యలపై పూర్తి వివరణ ఇవ్వాలి అంటూ నోటీసుల ఆదేశాలు జారీ. ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ కమిషన్కు, ముఖ్యంగా ఛైర్మన్ ఇక్బాల్ అహ్మద్



ఖాన్పై పూర్తి నమ్మకం ఉందని సమస్య పరిష్కారం అవుతుందని రాయచోటి ఘటనలో దోషుల ను శిక్షిస్తు మరల ఇటువంటి ఘటనలు పునరా వృతం కాకుండా పూర్తి చర్యలు ఉంటాయని అద్వకేట్ సాదిక్ షేక్ కృతజ్ఞతలు తెలుపుతూ ఆశాభావం వ్యక్తం చేశారు. మైనారిటీస్ కమిషన్ ఆఫీస్ సెక్రటరీ నిజాం ఉద్దీన్కి కూడా సన్మాన్ ఎన్జీవో తరపున సాదిక్ షేక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వేసవిని దృష్టిలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు






**- ఏడుపాయల వనదుర్గ మాత అమ్మవారి దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు**

వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంగా రాజగోపురం నుండి గుడి వరకు చలువ పందిళ్లు, ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామని. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని కలెక్టర్ సంబంధిత తాసిల్దార్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. దేవాలయ ప్రాంగణం అంతా కలియతిరిగి భక్తులు దర్శనానికి ఏ రోజు ఎంత మంది వస్తున్నారు, మంగళ, శుక్ర, ఆదివారం భక్తుల రద్దీ, సౌకర్యాల గురించి కలెక్టర్ ఆలయ నిర్వాహకులు, తాసిల్దార్స్ ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో భక్తులకు ఎండ నుండి ఉపశమనం కలిగించడం కొరకు త్రాగునీరు .చలువ పందిళ్లు నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు ఉపయోగాలకు తీసుకురావాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సౌకర్యాలపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట తాసిల్దార్ సతీష్, ఆలయ ప్రధాన పూజారి శంకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్క్లబ్ భవన నిర్మాణానికి భూమి పూజ

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



నేడు పెద్దమందడి మండలానికి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి రానున్నట్లు ప్రెస్క్లబ్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రెస్క్లబ్ భవన నిర్మా ణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు ఆయన సందర్భంగా అభినందన సభలో వారు పాల్గొంటారని తెలిపారు.అదేవిధంగా సమావేశానికి వనపర్తి జిల్లా నుండి జర్నలిస్టుల యూనియన్ నాయకులు, సీనియర్ జర్నలిస్టు పాల్గొంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# దేశంలో విద్య కషాయికరణకు, మతోన్మాదంకి వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలి.

- యస్.యఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ.నాగరాజు పిలుపు.
- యువత డ్రక్స్,మాదక ద్రవ్యాలను తరిమికొట్టాలి.
- డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపు.





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
దేశంలో విద్య కషాయికరణకు, మతోన్మాదంకి, డ్రక్స్ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్దులు,యువకులు పోరాడాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని తాళ్ళ. నాగరాజు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్,యస్.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి తుడుం. ప్రవీణ్‌లు పిలుపునిచ్చారు.మార్చి 23 భగత్ సింగ్ సహచరుల 94వ వర్ధంతి సందర్భంగా యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్మారక వారోత్సవాలలో భాగంగా స్థానిక ఖమ్మంలోని పులిపాటి ప్రసాద్ నర్సింగ్ కళాశాలలో "మతోన్మాదం–డ్రక్స్–యువతపై ప్రభావం" అనే అంశంపై యస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పునుకుల. సుధాకర్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది.రిగింది.ఈ సెమినార్‌కు వారు అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ నేటి యువత ఇక చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని,వాటిని అధిగమించి సేవా కార్యక్రమాలు క్రీడా రంగాల్లో ముందునని అన్నారు. విద్యార్థులను యువతులను చైతన్యపరచడంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ముందుంటుందని ఆయన అన్నారు.భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులకు నిజమైన నివాళి అంటే యువత మతోన్మాదం మీద పోరాటం చేయటమే అనీ వారు అన్నారు.ముఖ్యంగా భగత్ సింగ్ మతోన్మాదం మీద అనడే ఆయన పోరాటం చేశారని,అందుకే నేటి యువత వారి ఆశయాలు ముందు తీసుకు పోవాలంటే మతోన్మాదంకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు అన్నారు.అవినీతి, మతోన్మాదం డ్రగ్స్, అశ్లీల సినిమాలు,కార్పొరేట్ క్రీడలు, అత్యాచారాలు, యూటీజింగ్,ర్యాగింగ్, మద్యం, కల్తీ, ఇవే కాక రాజకీయ రంగంలో,ఆర్థిక రంగంలో రుగ్మతల మీద,దేశంలో విద్య కషాయికరణకు, మతోన్మాదంకి, డ్రక్స్ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్దులు,యువకులు పోరాడాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోయస్‌యఫ్‌ఐ జిల్లా నాయకులు మనోజ్,లోకేష్,గీతాంజలి,పుష్ప విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## మోరంపూడి అప్పారావుకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ (50) మంగళవారం సాయంత్రం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మోరంపూడి అప్పారావు ను చరవాణిలో పరామర్శించి, వారి సోదరుడు మృతిపట్ల సంతాపం తెలిపారు. మోరంపూడి రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. మోరంపూడి అప్పారావుకు పలువురు పరామర్శ మాజీ ఎంపీ నామ ఆదేశాలు మేరకు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్‌లు బుధవారం సాయంత్రం సూరంపాలెం గ్రామం వెళ్లి మోరంపూడి అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం తెలిపారు. వారి వెంట జగన్నాధపురం మాజీ సర్పంచ్ గడ్డం భవాని– నతానిల్, సాయిన్ని సుబ్బారావు, నున్నా సత్యనారాయణ, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు తదితరులు వున్నారు.

## భారీగా విస్తరిస్తున్న మహానగరం

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**
హైదరాబాద్ మహానగర విస్తరణపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఉన్న హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలతో పాటుగా.. కొత్తగా ఫోర్త్ సిటీ (ఫ్యూచర్ సిటీ)ని నిర్మిస్తున్నారు. దాదాపు 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది. ఇందులో భాగంగా.. హెచ్ఎండీఏ తరహాలో ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి కోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ప్రస్తుత హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగు రోడ్డు మధ్య మె?త్తం 56 గ్రామాలతో ఈ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నారు.అయితే ఈ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను పక్కా మాస్టర్ ప్లాన్ ప్రకారం అద్భుతంగా డెవలప్ చేయనున్నారు. ప్రస్తుతం ఈఅఈం పరిధిలోకి 56 గ్రామాలను తీసుకున్నారు. గతంలో ఇందులోని కొన్ని గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలో ఉండగా.. తాజాగా ఎఫ్‌సీడీఏ పరిధిలో కలిపారు. ఔటర్ రింగ్రోడ్ అవతల, శ్రీశైలం నేషనల్ హైవే, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు గ్రామాలను సైతం దీని పరిధిలోకి తీసుకొచ్చారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు సైతం ఎఫ్‌సీడీఏ పరిధిలో చేర్చారు.ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా.. మీర్‌ఖాన్ పేట గ్రామంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ అండ్ ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నారు. దీంతో పాటుగా.. అథారిటీ పరిధిలోని పలు హబ్లను కలిపి 12 జోన్లుగా విస్తరించే ఛాన్స్ ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్‌న్ఫ్రాస్ట్రక్చర్ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు, ఎకనామిక్ జోన్ను అభివృద్ధి చేయనున్నారు. అథారిటీ పరిధిలోనే కాంప్రహెన్సివల్ మాస్టర్ప్లాన్తో పాటు అన్ని ప్రాంతాలకు మల్టీ మోడల్ కనెక్టివిటీ, మోడరన్ అర్బన్ ఎమినిటీస్ సైతం కల్పించనున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో కొత్తగా రేడియల్ రోడ్లు, మెట్రోరైల్ కనెక్టివిటీని కూడా అవకాశం కల్పించనున్నారు. ఫ్యూచర్ సిటీ మెట్రోపై ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. 1.ఫ్యూచర్ సిటీ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను ప్లాన్ ప్రకారం డెవలప్చేయనున్నారు. దీంతో ఏయే ప్రాంతాలు ఇందులో కలుస్తాయన్న అంశంపై అంతా ఆసక్తి నెలకొన్నది. 2.ఎఫ్సీడీఏ పరిధిలోకి ఇప్పటికే హెచ్ఎండీఏలోని 56 రెవెన్యూ గ్రామాలను కలపగా.. ఔటర్ రింగ్ రోడ్ అవతల, శ్రీశైలం జాతీయ రహదారి, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు ప్రాంతాలను కూడా తీసుకువచ్చారు. 3.రాజీవ్గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు కూడా ఫ్యూచర్ సిటీలో వచ్చి చేరాయి.

## ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

-కనీస వేతనాన్ని రోజుకి 400 రూపాయలు పెంచాలి.
-ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన - జాజిరి శ్రీనివాస్.



**సత్తుపల్లి,ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తుపల్లి మండల పరిధిలోని రామ గోవిందాపురం గ్రామంలోని ఉపాధి కార్మికుల పని ప్రదేశాన్ని సందర్శించి, ఆయన కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాజిరి మాట్లాడుతూ, కూలీల పని ప్రదేశాలలో నీడ కోసం టెంట్, మంచినీళ్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్,ఏర్పాటు చేయాలన్నారు.అటవీ ప్రాంతాల్లో ట్రెంచ్ పనులు చూపించడంతో గట్టినేలా రాళ్లతో కూడిన భూములలో మహిళలు పనిచేయలేక చేతులకు బొబ్బలు వచ్చి ఇబ్బంది పడుతున్నరన్నారు. గ్రామాలలో చెరువు కాలువల పూడిక తీత, ఫీల్డ్ చానల్స్ పనులు చేపట్టాలన్నారు. కూలీలకు వేతనాలు ఇవ్వడంలో కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ క్రమ పద్ధతిలో నిర్వీర్యం చేస్తుందన్నారు. ఉపాధి హామీ కోసం బడ్జెట్ కేటాయింపులను కాలక్రమెన తగ్గిస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం కింద కనీస వేతనాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఇవ్వబడిన పని దినాలు సంఖ్య కనీస వేతనాన్ని రోజుకి 400 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కుమారపు లక్ష్మణరావు, తగరం పోలయ్య, మల్లయ్య, కోటమర్తి సీతారామమ్మ, అనూష,దండు లక్ష్మి,పిల్లి నాగమణి, వెంకటరత్నం,విజయ కుమారి పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు తక్షణమే అమలు చేయాలి


- ధర్నా చేపట్టిన సీపీఎం పార్టీ



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని కోరుతూ బుధవారం ఖమ్మంజిల్లా, వేంసూరు మండల కేంద్రంలో ని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం పార్టీ ధర్నా చేపట్టారు. అనంతరం ఇంచార్జీ తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్,అర్వపల్లి వెంకటే శ్వరరావు, గడిపర్తి మోహన్ రావు,సీనియర్ నాయకులు కొత్తా సత్యనారాయణ,ఎండిమండల వెంకటేశ్వరరావు, అర్వపల్లి గోపాలరావు,లింగపాలెం గ్రామ శాఖ కార్యదర్శి కొత్తా వెంకటేశ్వరరావు,రాయల చెన్నారావు,సుజాత,సాధు శరత్ బాబు,శంభునిగూడెం గ్రామ శాఖా కార్యదర్శి అర్వపల్లి నరసింహారావు,నున్నా సత్యం,సూరయ్యలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకం

- పసునూరి దయాకర్, ఎంపీటీసీల ఫోరం స్టేషన్ ఘనపూర్ మాజీ మండల అధ్యక్షుడు



**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:**
ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభలో మంగళవారం ఆమోదం తెలపడంతో స్టేషన్ ఘనపూర్‌లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు సింగపురం దయాకర్ నేతృత్వంలో బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. వర్గీకరణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా సింగపురం
దయాకర్ మాట్లాడుతూ, "ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మకం. దశాబ్దాలుగా సాగుతున్న ఈ పోరాటం ఎట్టకేలకు ఫలితం ఇచ్చింది. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతి పార్టీకి కృతజ్ఞతలు. వర్గీకరణ అమలైనప్పుడే నిజమైన న్యాయం జరుగుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రడపాక రాజ్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు జ్యోష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సింగపురం రాజు, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మణి, యువ నాయకులు మాతంగి కుమార్, ఐలపాక భూషణం, ప్రతిష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయండి

**కమాన్‌పూర్, తెలంగాణ ముచ్చట్లు :**
రామగిరి మండలం కల్వచర్ల పరిధిలోని గోకుల్ నగర్ లో యాదవ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు ని హైదరాబాద్ లో కలిసి కల్వచర్ల గ్రామంలో సుమారు 200యాదవుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, గతంలో నిర్మించిన కుల సంఘం గదులు శిథిలావస్థకు చేరడం మరియు ప్రస్తుత జనాభా పెరుగుదల వల్ల దానిని వినియోగించలేకపోతున్నాము అని తెలుపుతూ కుల సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుకు ఉన్న భూమిలో మిని ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడానికి ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని యాదవ సంఘం తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదం

మొదటి పేజీ తరువాయి
గ్రామం లోనైనా 100 శాతం రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే శాసనసభ సభ్యత్వాలను వదులుకుంటామని హరీశ్‌రావు, కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, నేను సవాల్ చేశాం. కానీ కాంగ్రెస్ సర్కార్ ముందుకు రాలేదు. రైతుకూలీలకు ఆర్థిక సాయం చేశామని నమ్మబలుకుతున్నారు. రైతు కూలలీలకు రూ. 12 వేలు ఇచ్చినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

### ఎవరికి నచ్చినా నచ్చకపోయినా
## టారిఫ్‌ల విధింపు వాస్తవమే ..?

మొదటి పేజీ తరువాయి
అత్యధిక స్థాయిలో సుంకాలు విధిస్తోందని ట్రంప్ పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఆయన యూఎస్ కాంగ్రెస్‌లో మాట్లాడుతూ.. ఏప్రిల్ 2 నుంచి భారత్ సహా పలు దేశాలపై పరస్పర సుంకాలు అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. దీనిపై వెనక్కి తగ్గే అవకాశమే లేదని చెప్పారు

### ఫోటో ఫన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో
## చలి వేంద్రం ప్రారంభం



**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**
టేక్మల్: టేక్మల్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో బుధవారం ప్రతి ఏటా ఫొటోఫన్ ఫోటో స్టూడియో యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రతి ఏటా చలి వేంద్రం ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి చలి వేంద్రంను మెదక్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ మజహర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ చలి వేంద్రంను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టేక్మాల్ మాజీ జెడ్పీటీసీ సర్వాణి సరోజ మల్లేశం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రజల దాహార్తిని తీర్చడానికి చలి వేంద్రంను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మాన వసేవ హే మాధవ సేవ అనే విధంగా సమాజ సేవ చేస్తున్న మాజహర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి లు,మాజీ ఎంపీటీసీ సక్రు నాయక్, సీనియర్ నాయకులు విద్యా సాగర్, రాష్ట్ర యన్‌యస్‌యుఐ కార్యదర్శి మహేష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, సుబ్బారావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**
వర్ధన్నపేట నియోజకవర్గం హసన్ పర్తి మండల కేంద్రంలో బుధవారం రోజు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు మంత్రులు ప్రతిష్టాత్మకంగా బీసీలకు 42% రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ ఆమోదింపజేసి నిరుద్యోగ యువతకు చేయూతగా రాజీవ్ యువ వికాసం పథకాలపై నిర్ణయం తీసుకున్న సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్.నాగరాజు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణీ చేసి డప్పు చప్పుల మధ్య బాణాసంచా కాల్చి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ బీసీలకు 42% రిజర్వేషన్ యువతకు అండగా రాజీవ్ యువ వికాస పథకం ద్వారా 50వేల నుండి నాలుగు లక్షల వరకు అర్హులైన అందరికీ ఇవ్వడం ద్వారా యువతి, యువకులు ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామంచ దయాకర్ 66వ డివిజన్ అధ్యక్షుడు కిరణ్, మహిళా అధ్యక్షురాలు జోరుకప్పుల, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్ కుమార్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి మదన్ గౌడ్,చిర్ర విజయ్ పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# దళితుల పెన్నిధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**-ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓనపాకాల ప్రసాద్**

**మొగుళ్లపల్లి మార్చి 19 న్యూస్ 10 :**

అసెంబ్లీలో ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వనికి ఋణపడి ఉంటామని దళితుల పెన్నిధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మొగుళ్లపల్లి ఎస్సిసెల్ మండల అధ్యక్షులు ఓనపాకాల ప్రసాద్ అన్నారు. అయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో గత 35 సంవత్సరాల నుండి దండోరా ఉద్యమం ద్వారా మాదిగలు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చేస్తున్న పోరాటం. ఈ రాష్ట్రంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించుటకు. రిజర్వేషన్ ఫలాలను ఎస్సీ రిజర్వేషన్లలో జనాభా దామాషా ప్రకారంగా కల్పించాలని మాదిగలు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని పోరాటానికి మద్దతుగా సుప్రీంకోర్టులో కేసు వాదించి దానికి సంబంధించిన పూర్తి సహకారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఒక సబ్ కమిటీ ద్వారా మున్ముం దు ఎలాంటి కారణాలతో రిజర్వేషన్ ప్రక్రియ ఆగిపోకుండా పూర్తిస్థాయిలో అమలు జరగాలని. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర అసెంబ్లీలో ఈరోజు ఇచ్చిన మాటకు మాదిగ మాదిగ ఉపకులాలకు కట్టుబడి ఉండి రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు ఈ జిల్లా మాదిగల పక్షాన ఎంతో రుణపడి ఉంటామని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ధన్యవాదాలు తెలియజేస్తు రానున్న రోజుల్లో రాష్టంలో ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి ఈ నియోజకవర్గ ప్రజల కష్టాలే తమ వృత్తిగా భావించి నిరంతరం రోజుకు 18 గంటలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన



కార్యదర్శి నడిగోటి రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి నీరటి మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగళపల్లి శ్రీనివాస్, దొమ్మేటి ఓదెలు , పర్లపల్లి మాజీ సర్పంచ్,ఎస్సీ సెల్ మొగుళ్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండారి భద్రయ్య, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బండారి కొమురయ్య, సదా రాజు, నేరుపటి జంపయ్య, పాల్గొన్నారు

# 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి



- -మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ
- -10వ తరగతి పరీక్షల కోసం 41 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- -జిల్లాలో ఎక్కడా మాస్ కాపీంగ్ జరగకుండా చూడాలి
- - 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**

జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్‌లో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే సుమారు 7 వేల మంది విద్యార్థుల కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్‌లో త్రాగు నీరు అందించాలని,

పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచా యతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదే శించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌక ర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది , ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.జిల్లాలోని పరీక్ష కేంద్రాలలో ఎక్కడ మాస్ కాపీంగ్ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు అవసరమైన పోలీసు భద్రత ఉండే విధంగా చూడాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా సమాధాన పత్రాల పంపుటకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత ఇతర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వద్దు...అందరం సమన్వయంతో కలిసి పని చేద్దాం

**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**- సిబ్బంది సమస్యల పోలీస్ దర్బార్ పరిష్కారానికె**

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**

విదుల్లో నిర్లక్ష్యం వద్దని, అందరం సమన్వయంతో కలిసి పని చేద్దామని సీపీ అంబరి కిషోర్ ఝా అన్నారు.రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంకు సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మనమందరం ఒక కుటుంబం. అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళిక బద్ధంగా డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తనతో విధులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ, యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదు అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోండి. మానసిక శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చు అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలోలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అధికారులు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్,వామన మూర్తి, సంపత్, ఆర్ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.





# అలనాటి అందాల నటుడు, ఎవర్ గ్రీన్ సోగ్గాడు శోభన్ బాబు.

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**

కనురెప్ప మరల్చలేని అందం శోభన్ బాబు సొంతం. ఎన్నో మరిచిపోలేని పాత్రలకు జీవం పోసి, తెలుగు వారి గుండెల్లో మహారాజుగా వెలుగొందింది ఆయన రూపం. ఇద్దరు భార్యల మధ్యలో నలిగిపోయే పాత్రలో నటించి మహిళా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన సోగ్గాడు ఆయన. ప్రేమకథలకు రొమాంటిక్ హీరోగా, మాస్, క్లాసికల్ పాత్రలకు నిర్వచనంగా నిలిచారు శోభన్ బాబు. ట్రాయా ంగిల్ లవ్ స్టోరీలకు ట్రెండ్ సెట్టర్ గా నిలిచిన అరుదైన హీరో శోభన్ బాబు. నేడు ఆ అందాల సోగ్గాడి జయంతి. జనవరి14, 19 37లో కృష్ణా జిల్లా చిన నందిగామలో పుట్టిన శోభన్ బాబు అసలు పేరు ఉప్పు శోభనా చలపతి రావు. సామాన్య రైతుల కుటుంబంలో జన్మించిన ఈయన హైస్కూల్లో చదివిన రోజుల్లోనే నాటకాలపై ఆసక్తిని పెంచుకున్నారు. మద్రాసు లా కోర్సులో చేరినప్పటికీ నటన పైన ఆసక్తితో సినిమా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఉదయం కాలేజీకి వెళ్ళి, మధ్యాహ్నం నుండి స్టూడియోల వెంట తిరిగేవారు.. అప్పుడే తన పేరును శోభన్ బాబుగా మార్చుకున్నారు. 1959లో శోభన్ బాబు తన మొదటి సినిమా.. 'దైవబలం' చేశారు. ఎన్టీయార్‌తో కలిసి చేసిన ఈ సినిమా విజయవంతం కాలేదు. దాని తర్వాత నెక్స్ ఏడాదే భక్త శబరి చిత్రంలో మునికుమారుడుగా నటించారు. ఆ సినిమా సక్సెస్ కావడంతో..

సినీ పరిశ్రమకు, తెలుగు ప్రేక్షకులకు పరిచయ మయ్యారు శోభ న్ బాబు. తర్వాత వచ్చిన చిన్న చిన్న అవకాశాలను సైతం సద్విని యోగం చేసుకుంటూ తెలుగు టాప్ హీరోల్లో ఒకరిగా నిలిచారు. నర్తనశాల, వీరాభిమన్యు, బంగారు పంజరం, మనుషులు మారాలి, దేవాలయం, సంపూర్ణ రామాయ ణం, బుద్ధిమంతుడు సినిమాలు శోభన్ బాబుకు మంచి పేరును తెచ్చిపె ట్టాయి. దేవత, పండంటి కాపురం, కార్తీక దీపం సినిమాలతో శోభన్ బాబు మహిళా ప్రేక్షకు లకు ఆరాధ్య కథానాయకుడుగా మారిపో యారు. హీరోగానే కెరీర్ ముగిం చిన శోభన్ బాబునటభూషణ, సోగ్గాడు, ఆంధ్రా అందగాడు బిరుదులను సొంతం చేసు కున్న శోభన్ బాబు సినీ ఫీల్డ్‌లోనూ వెరీ హంబుల్ మ్యాన్ అనే పేరును తెచ్చుకు న్నారు. ఎప్పుడూ ఎటువంటి కాంట్ర వర్సీల కు పోకుండా?. అందరితోనూ కలిసి పోయే ఆయన సినిమాలకు దూరం అయిన తర్వాత మాత్రం ఎవరికీ కనిపించకుండా? కుటుం బానికే పరిమితమయ్యారు. హీరోగానే తన కెరీర్ ముగించారు. సహాయక పాత్రల జోలికి పోలేదు. సినీ జీవితానికి స్వస్తి చెప్పిన తర్వాత శోభన్ బాబు శేష జీవితాన్ని అందరికీ దూరంగా మద్రాసులో తన సొంత ఇంటిలోనే గడిపారు. మార్చి 20, 2008న కన్ను మూశారు. శోభన్ బాబు మనిషిగా మరణిం చినా.. నటుడిగా.. ఉత్తమ వ్యక్తిగా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ఇప్పటికీ ఎవర్ గ్రీన్ సోగ్గాడిగానే నిలిచి ఉన్నారు.



## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన ఏసీపీ ఎదుల్లా కిషోర్

**ధర్మారం, తెలంగాణ ముచ్చట్లు :**

ఎస్సీ వర్గీకరణ సందర్భంగా హైదరాబాద్లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ములుగు డీసీఅర్బీ ఏసీపీ ఎదుల్లా కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## వేగవంతంగా కమర్షియల్ ట్రేడ్ వసూలు చేయండి



**జిడబ్ల్యూఎంసీ, తెలంగాణ ముచ్చట్లు :**

వేగవంతంగా కమర్షియల్ ట్రేడ్ వసూలు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.బుధవారం కమర్షి యల్ ట్రేడ్ పన్ను వసూళ్లపై ప్రజారోగ్య విభాగ ఉన్నతాధికారులు డిప్యూ టీ కమిషనర్‌లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కమర్షియల్ ట్రేడ్ వసూళ్ల ను వేగవంతం చేయడానికి సానిటరీ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు జవాన్లతో బృందాలు ఏర్పాటు చేసి కాజీపేట సర్కిల్‌కు 7 బృందాలు కాశిబుగ్గ సర్కిల్‌కు 7బృందాలను కేటాయించి ప్రతి రోజు పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్న కమర్షియల్ షాపుపై ప్రత్యేక దృష్టి సారించి ట్రేడ్ వసూళ్లు జరిపేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఆస్తి పన్నుల వసూళ్లలో గడువులోగా లక్ష్యాన్ని చేరుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని కమిష నర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్ ఎంహెచ్ఓ డా. రాజేష్ ఐటి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇంటర్ పరీక్షలకు 96.26 శాతం విద్యార్థులు హాజరు

**-ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**

నేడు జిల్లాలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం సంవత్సరం పరీక్షకు 96.26 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ , కామర్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు 4984 మంది హాజరు కావాల్సి ఉండగా, 4798 మంది హాజరు కాగా,186 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, బుధవారం 96.2 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం




**ధర్మారం- తెలంగాణ ముచ్చట్లు :**

ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు చేసామని తాసిల్దార్ ఎండి వఖిల్ అన్నారు . తాసీల్దార్ కార్యాలయ అవరణలో ఎర్పాటు చేసిన చలివేంద్రంను తాసీల్దార్ సిబ్బందితో కలిసి బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చలి వేంద్రాన్ని ఎర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని పలు గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం ప్రజలు కార్యాలయానికి వస్తూ, పోతుంటారని , వారితొ పాటు సిబ్బంది దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు చేసామని తాసిల్దార్ ఎండి వఖిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ఉదయ్,ఆర్ఐలు నవీన్ రావు, వరలక్ష్మి , జూనియర్, సీనియర్ అసిస్టెంట్‌తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో
# తెలంగాణ వంటకాల పరివార్

**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**

గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో లైఫ్ సైన్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ముందస్తు ఉగాది సంబరాలలో భాగంగా తెలంగాణ వంటకాల పరివార్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీటీ బీసీ మూడ వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రకరకాల తెలంగాణ వంటకాలను, వీటిలో ఉన్న పోషక విలువలు, మానవ శరీరానికి ఎలా ఉపయోగపడతాయో చార్ట్స్ రూపంలో వివరించారు. అనంతరం గాయత్రీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్, గాయత్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లంకి రజినీ దేవి మాట్లాడుతూ ఈరోజు యువతరం ఇంటి ఫుడ్‌ని మర్చిపోయి జంక్ ఫుడ్ కి అలవాటు పడుతున్నారు. యువతరం తప్పు త్రోవ పట్టకుండా ప్రతి ఒక్కరూ అమ్మ చేతి వంటతో ఆరోగ్యంగా జీవించాలని అదే విధంగా పండించిన రైతులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలని, రైతును గౌరవించాలని ఉపన్యాసించారు. గాయత్రీ కళాశాల కరెస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమంను ఏర్పాటు చేసిన విద్యార్థులకు ఈ ఉగాది సంవత్సరం ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విన్నపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే. రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ డే పార్టీ వేడుకలు



**మందమర్రి టౌన్ , తెలంగాణ ముచ్చట్లు**

సింగరేణి ఉన్నత పాఠశాలలో 2024 25 సంవత్సరానికి 10వ తరగతి పూర్తి చేసి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ ఏర్పాటు చేసిన ఫేర్వెల్ డే పార్టీ వేడుకలు ఆనందోత్సవాల నడుమ ఘనంగా విద్యార్థిని ,విద్యార్థులు నిర్వహించారు. మందమర్రి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో సీనియర్ విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు బుధవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ కు విద్యార్థులు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఇందులో భాగంగా పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పెన్నులు హాల్ టికెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులకు గౌరవాన్ని అందిస్తూ చదువు పూర్తి చేసుకుని పాఠశాలను వదిలి వెళుతున్న వారి కోసం ఏర్పాట్లు అభినందనీయమని కొనియాడారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల శిక్షణలో విద్యను అభ్యసించిన అందరూ పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశాభవం వ్యక్తం చేశారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడులకు లోను కాకుండా చదువు పైనే దృష్టి పెట్టి ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. సింగరేణి పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం సింగరేణి యాజమాన్యం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలతో పాటు ఉచితంగా పుస్తకాలు యూనిఫాం పంపిణీ చేస్తూ మధ్యాహ్న భోజనం కూడా కల్పిస్తుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ దూడల మల్లికార్జున స్వామి దేవాలయంలో
# ముదిరాజ్ సంఘం నేతల పూజలు



**పర్వతగిరి,తెలంగాణ ముచ్చట్లు :**

శ్రీ దూడల మల్లికార్జున స్వామి దేవాలయంలో ముదిరాజ్ సంఘం నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామంలో శ్రీ దూడల మల్లికార్జున స్వామి దేవాలయంలో ధ్వజ స్థంభ ప్రతిష్ట సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ దూడల మల్లన్నను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, జిల్లా మత్స్యశాఖ సొసైటీ చీఫ్ ప్రమోటర్ అధ్యక్షులు చొప్పరి సోమన్న ముదిరాజ్,వరంగల్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ అల్లాడి నరసయ్య ముదిరాజ్, పర్వతగిరి మండల అధ్యక్షులు రావుల రాజు ముదిరాజ్,మండల యువత అధ్యక్షులు పిట్టల రాజు ముదిరాజ్,మండల కోశాధికారి పులుగుజ్జ రాజు ముదిరాజ్,చిరుత దర్గయ్య,స్థానిక ముదిరాజ్ కుల సభ్యులు,నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడినీ అధిగ మించి పరీక్షలకు సిద్ధం కావాలి

- యువతకి వాలీబాల్ కిట్స్ పంపిణి
- ఎలాంటి బయాలు లేకుండా నిర్భయంగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి
- డీసీపీ కరుణాకర్

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**

విద్యార్థులు ఒత్తిడిని అదిగ మించి పరీక్షలకు సిద్ధం కావాలని డీసీపీపి. కరుణాకర్ అన్నారు. ఓదెల మండలంలో పోలీసులు – మీ కొసం కార్యక్రమంలో భాగంగా పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ– విద్యార్థులకు అవగాహన సదస్సు, ప్యాడ్స్, పెన్స్ పంపిణి కార్యక్రమం ను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఓదెల పాఠశాలలో నిర్వహించగ, .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ హాజరై విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష సామగ్రి పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్స్‌ను ఏసీపీ జి.కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ...పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ఆత్మవి శ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని డిసిపి విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయాలకు, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు రాయాలని సూచించారు.. ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. దాదాపుగా ప్రజలం దరూ వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఉంటారు వారందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తారని, వారికి సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి అనేది జీవిత ంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికా కూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని డీసీపీ సూచించారు. అనం తరం కనగర్తి, ఓదెల, పోత్కపల్లి మండలాలకు చెందిన యువతకి వాలీబాల్ కిట్స్ అందించి, డిసిపి, ఏసిపి, ఇతర పోలీసు అధికారులు అందరు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్, సిబ్బంది, వై రమేష్ ఎంఈఓ,, హరి ప్రసాద్ జిహెచ్ఎంఈఓ జి అంజన్ కుమార్, అనిత సైకియాట్రిస్ట్, లక్ష్మీనారాయణ ఇన్చార్జ్ హెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ ఓదెల, బి సాంబయ్య జిహెచ్ఎంపిహెచ్ఎస్ పోత్కపల్లి, ఎన్ ఏసుదాసు జిహె చ్ఎం జడ్పిహెచ్ఎస్ కొలనూరు, వై రమేష్ జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ కనగర్తి, ఈ జె సర్వోత్తమ్ రెడ్డి ఇన్చార్జి హెచ్ఎం జడ్పిహె చ్ఎస్ గుంపుల, జి శ్రీనివాస్ ప్రిన్సిపల్ మోడల్ స్కూల్, కే జ్యోతి కేజీబీవీ స్కూల్ ఓదెల, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.





# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

- ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్

**పర్వతగిరి,తెలంగాణ ముచ్చట్లు :**



గ్రామాల్లో వేసవి కాలం నీటి ఎద్దడి లేకుండా నివారణకు చర్యలు చేపట్టాలని పర్వతగిరి ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ సూచించారు.బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ తాగునీరు, ఉపాధి హామీ పనులు,నర్సరీ లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని,గ్రామాల్లో బోర్లు అన్ని రిపేర్లు చేయించి ఉంచాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామాల వారిగా తాగునీరు సమస్యలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈని ఆదేశించారు.అలాగే అన్ని గ్రామాల్లోని నర్సరీలలో జూన్ వరకు మొక్కలు అందుబాటులో ఉండాలని,ఖాళీ బాగ్స్‌ల్లో నారు లేదా విత్తనాలు వేయాలని,అన్ని నర్సరీలలో 100% మొక్కలు ఉండాలని తెలిపారు.అలాగే అన్ని గ్రామాల్లో టార్గెట్ ప్రకారం కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని,పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు (నీడ, తాగునీరు,మెడికల్ కిట్) ఉండాలని సూచించారు. 80 రోజులకు పైగా పని చేసిన కుటుంబాలకు డిమాండ్ ఇచ్చి వారికి 100 రోజులు పని దినాలు పూర్తి చేయించాలని ఆదేశించారు.ఎంపీఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజుల్లో 100 శాతం టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని,గ్రామాల్లో ఉన్న స్మశాన వాటికలలో నీటి వసతి,విద్యుత్ సదుపాయం ఉండాలని, ఎస్‌బిఎం పెండింగ్ ఉన్న మరుగుదొడ్లను ఈ నెలాఖరులోగా కట్టించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఏవో ప్రశాంత్, వెటర్నరీ డాక్టర్లు రాజు,రాజేష్, మిషన్ భగీరథ ఏఈ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ,గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్‌లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు :**



హాస్టల్‌లో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ నయీమ్ నగర్ లోని బీసీ సంక్షేమ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, సౌకర్యాలు ఎలా ఉన్నాయని బీసీ సంక్షేమ అధికారి రామ్ రెడ్డి, హాస్టల్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. వంట గదిలో విద్యార్థుల కోసం తయారుచేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ చార్ట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై ఏయే కళాశాలల్లో చదువు తున్నారు, ఏయే ప్రాంతాలకు చెందినవారు, కళాశాల లకు ఎలా వెళ్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్, ఉదయం, మధ్యా హ్నం, సాయంత్రం భోజనం గురించి విద్యార్థులను కలెక్టర్ అడిగారు. వాటర్ సప్లై ఎలా ఉంది, ఫుడ్ కమిటీ ఉందా, కొత్త మెనూ ప్రకారం హాస్టల్‌లో సదుపాయాలు అందిస్తున్నారా, ఫ్రూట్స్ ఇస్తున్నారా, ఏవైన సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కళాశాలకు వెళ్లి వచ్చిన తరువాత హాస్టల్ వార్డెన్ అనుమతి లేనిదే బయటకు వెళ్లొద్దన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అన్ని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

హనుమకొండ జిల్లా భీమారం పలివేల్పుల రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, వాష్ ఏరియాను పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో భద్రపరిచిన కూరగాయలు, కోడిగుడ్లు, ఇతర ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాల్లో భోజనం చేస్తున్న విద్యార్థినులతో పాటు తరగతి గదుల్లో ఉన్న విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. హాస్టల్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సుభాషిణి ని కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్, వాష్ ఏరియా, కారిడార్ పరిసరాలు, కొన్ని ఆహార పదార్థాలు బాగా లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని హాస్టల్ ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. టాయిలెట్స్ మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్‌గా
# డాక్టర్ పీవీ నంద కుమార్ రెడ్డి

**ఎంజీఎం, తెలంగాణ ముచ్చట్లు :**



కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సెలర్‌గా డాక్టర్ పీవీ నంద కుమార్ రెడ్డి బుధవారం అధికారికంగా తన కార్యాలయంలో బాధ్య తలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ ప్రతిష్టను పెంపొందించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలనిసూచించారు. అనంతరం వర్సిటీలోని పలు విభాగాలను పరిశీలించి యూనివర్సిటీ సిబ్బందితో ముచ్చటించారు. నూతన వీసీకి రిజి స్ట్రార్ డాక్టర్ సంధ్య, కంట్రోలర్ అఫ్ ఎక్సమి నేషన్స్ డాక్టర్ మల్లేశ్వ ర్,జాయింట్ రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్, అడ్మిషన్ కమిటీ మెంబెర్ డాక్ట ర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ హేమంత్ కుమార్, ఫైనాన్స్ ఆఫీసర్ ఖాలిద్ అభినందనలు తెలిపారు.

# గోవాకు బాడ్మింటన్ క్రీడాకారులు



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

గోవాలో ఐదు రోజులపాటు జరిగే నలభై ఏడవ భారత మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలకు హనుమకొండ జేఎన్ఐఎస్ నుండి 18 మంది క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లారు. టీబిఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో షటిల్ క్రీడాకారులు ఉత్సాహంగా హనుమకొండ నుండి గోవా బయలుదేరి వెళ్లారు. జాతీయ క్రీడాకా రులు గడ్డం కేశవమూర్తి, కొత్తగట్టు సుధాకర్,కొలుగూరి ప్రభాకర్ రావు, పీచు రాజిరెడ్డి, కోట రమణారెడ్డి, పూజారి విజయకుమార్, పొరిక విజయ్ కుమార్, కోమాకుల మధుకర్, రాజు ప్రసాద్, ఎండ్ల బిక్షపతి, సంపత్ వెళ్లిన వారిలో ఉన్నారు. షటిల్ కోచులు కూరపాటి రమే ష్, మాడిశెట్టి శ్రీధర్ క్రీడాకారులందర్నీ అభినందించారు. గోవాలో తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులతో తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.

## రేవంత్ రెడ్డి చేతకానితనం
# వల్లనే పంటలు ఎండిపోతున్నాయి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాల్లో పంటలు ఎండుతున్నయ్. అంటే ముందు చూపులేని ఈ సన్నాసి, సోయిలేని కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎండల వలన పంటలు ఎండిపోతున్నాయని ముఖ్యమంత్రి చేతకాని మాటలు చెబుతున్నాడు?దానికి ముమ్మాటికి కారణం రేవంత్ రెడ్డినే. రేవంత్ రెడ్డి చేతకానితనం, తెలివి లేని తనం, సాగునీటి నిర్వహణ ప్రాజెక్టుల నిర్వహణ చేయలేని చేతకాని లేనితనం వల్లనే పంటలు ఎండిపోతున్నాయి. తుల పట్ల, రైతాంగం పట్ల ప్రభుత్వం తన బాధ్యత మర్చిపోయి మొద్దు నిద్ర పోతున్నది కాబట్టే పంటలు ఎండిపోతున్నాయి. ఎండిపోయిన ప్రతి ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున పంట నష్ట పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. ఎండిన ప్రతి ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సీతక్క



**ములుగు, తెలంగాణ ముచ్చట్లు :** ములుగు జిల్లా కేంద్రములో మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ నల్లెల కుమారస్వామి జ్ఞాపకార్థం ములుగు జిల్లా హాస్పటల్ ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ఆధ్వర్యములో చలి వేంద్రం ఏర్పాటు చేయగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగి, వడగాలులు వీస్తున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో తిరగొద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలని అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్ వినియోగించాలని, బయటి పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లను తాగాలని, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలన్నారు ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎంపీ రవిచంద్ర**

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పందిచారు. నిండు శాసనసభ సాక్షిగా ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెప్పి మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మధ్యంతర, రెండు వార్షిక బడ్జెట్లను ప్రవేశపెట్టింది ఇది అంకెల గారడీ తప్ప,ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు కొత్తగా ఒరిగిందేమీ లేదు. రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను మూడు కోట్ల నాలుగు వేల 965 కోట్ల (3,04,965)రూపాయల భారీ బడ్జెట్ ను ప్రతిపాదించింది అన్నారు.



# ఎంజీఎం సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**

"స్థానిక మంత్రి కొండా సురేఖమ్మా.. గడీదాటి బయటికి రా.. ఒక్కసారి ఎంజీఎం దుస్థితి చూడు.. ప్రజలు నీకు ఓట్లు వేసింది వారు చావడానికా.. " అంటూ బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిన్ను నమ్మి ఎమ్మెల్యే గెలిపించి మంత్రి పదవి అందిస్తే నీవు ఒరగబెట్టింది ఏమిటి అంటూ ప్రశ్నించారు. ఎంజీ ఎం దయనీయస్థితిపై వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాటం పేరుతో బుధవారం ఎంజీఎం ఆస్పత్రి వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎంజీఎంలో కనీసం వీల్‌చైర్లు, స్ట్రేచర్లు, బెడ్లు, ఆక్సిజన్, 2డీ, ఈసీజీ లాంటి మౌలిక వసతులు కూడా లేవని విమర్శించారు. వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నా ఏం లాభం అంటూ మండిపడ్డారు. సీఎం వద్దకు వెళ్లి పేదల ఆస్పత్రి అయిన ఎంజీఎం దుస్థితి వివరించలేని దద్దమ్మలు అంటూ ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అయిన సురేఖ ఒక్కరోజైనా ఆస్పత్రి గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు. ఆమెకు కావాల్సింది ఓట్లు, రాజభోగాలు మాత్రమేనని, ప్రజ లు ఏమైనా ఆమెకు పట్టదని, అవసమైతే తప్ప గడి నుంచి బయటకు రారని ఆరోపించారు.

**రేవంత్ సర్కాలు అన్నివిధాలా విఫలం..**

సీఎం రేవంత్‌రెడ్డి ఓ అసమర్థ సీఎం, ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పూర్తిగా విఫల మైందని రవికుమార్ విమర్శించారు. వరంగల్‌ను రాష్ట్ర రెండో రాజధాని చేస్తానని ఊకదంపుడు ప్రచారం తప్ప చేసిందేమీలేదన్నారు. ఉత్తర తెలంగాణకే పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎంలో సమస్యలు తాండ విస్తుంటే ఒక్కసారైనా ఆస్పత్రిని విజిట్ చేశారా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఒక్కసారి ఎంజీఎంకు రా... పేద బిడ్డల ఆక్రందనలు ఏమిటో తెలుస్తా యంటూ హితువు పలికారు. ఇక వైద్య ఆరోగ్యశాఖా మంత్రి ఉన్నాడా అన్న అనుమానం వస్తోందని రవి కుమార్ ఎద్దేవా చేశారు. కనీసం ఆయనకు ఎంజీ ఎం అంటూ ఒకటి ఉందన్న విషయం తెలియ నట్టుందని విమర్శించారు. స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు కమీషన్లు, ఆధిపత్య పోరు తప్ప ఎంజీఎంను బాగు చేయాలన్న సోయి ఏమాత్రం లేదని విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు స్పందించాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఎంజీఎం సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఏళ్ల నుంచి పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపు లేని తనంతో వరంగ ల్‌లోని ఎంజీఎం ఆస్పత్రి అధ్వానస్థితికి చేరిందని, మౌలిక వసతులు కల్పించి ఆస్పత్రిని బతికించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా ఉత్తర తెలంగాణకు పేదలకు పెద్ద దిక్కుగా, వేలాది మంది ప్రాణాలు కాపాడిన ఎంజీఎం ఆస్ప త్రి.. పాలకుల నిర్లక్ష్య వైఖరితో దయనీయంగా మారిందని మండిపడ్డారు. సరైన వైద్యులు లేక వైద్యం అందని ద్రాక్షగానే మారిందన్నారు. ఏళ్లు గడుస్తున్నా ఖాళీలను భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని రవికుమార్ తప్పుబట్టారు.



**ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌తోనే సరా..**

హైదరాబాద్ తర్వాత పెద్ద ఆస్పత్రి అయిన ఎంజీఎంకు ఇన్‌చార్జి సూపరింటిండెంట్‌తోనే కాలం వెల్లదీస్తున్నారని, దాంతో వైద్యులు, సిబ్బంది ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తున్నారని రవి కుమార్ ఆరోపించారు. కనీసం సమయపాలన పాటించడం లేద న్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక సిబ్బంది డబ్బుల కోసం రోగులను పీక్కుతుంటున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. డబ్బులు ఇవ్వని వారిని దుర్భా షలాడుతూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఎంజీఎంలో వైద్య పరికరాలు అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. 2డి, ఈసీవో పరీక్షలు కరువయ్యాయన్నారు. సిటీ, ఎంజోగ్రామ్, ఆక్సీజన్ ప్లాంట్ యంత్రాలు వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎంసీ, ఆర్‌సీయూ వార్డులో వంద పడకల చొప్పున అదనపు బెడ్లు వేయాలన్నారు.

**ఒకే బెడ్డుపై ఇద్దరు ముగ్గురు...**

ఎంజీఎంలో సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒకే బెడ్డుపై ఇద్దరుముగ్గురుని పడుకోబెట్టాల్సిన దుస్థితి వచ్చిందని, పాలకుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని రవికుమార్ ధ్వజమెత్తారు. ఎక్కడపడితే అక్కడే బయో వ్యర్థాలను పడుస్తున్నారంటూ మండిపడ్డారు. కంపుకొడుతున్న మరుగుదొడ్లు.. ఊడుతున్న గదుల పెచ్చులు.. ఎంజీఎంలో మరుగుదొడ్లు కంపుకొడు తున్నా ఎవరికీ పట్టడం లేదని మండిపడ్డారు. రోగులు నిత్యం ముక్కు మూసుకునే వార్డులో గడ పాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అంతేకాదు వార్డుల్లో ఫ్లోరింగ్ ఎక్కడికక్కడే తేలిపోయాయని, పైకప్పు నుంచి పెచ్చులు ఊడుతున్నాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, కంభంపాటి పుల్లారావు, పాల్గొన్నారు.

# సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటాలకు క్షీరాభిషేకం



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ 42% శాతం బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించి తెలంగాణ బీసీలకు న్యాయం జరిగేలా కృషి చేసిన సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలనుసారం ఘనంగా సంబరాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్ర పటానికి జిల్లా ఎస్‌సి, డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా బొమ్మతి విక్రం మాట్లాడుతూ పకడ్బందీగా కుల గణన పూర్తి చేసి బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్‌సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి.రామకృష్ణ మాట్లడుతూ .. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు గాను ఎన్నో ఏళ్ల నుంచి బీసీలు కులగనన విషయంలో మదన పడుతున్న సమయంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టినందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ మరియు ఎస్సీ వర్గీకరణలో ప్రత్యక్షమైన చొరవ చూపినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహకి మరియు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు, ఎస్సీలకు సామాజిక న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభు త్వం కృషి చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ తోట వెంకన్న కార్పొరేట్ పోతుల శ్రీమాన్, బీసీ సెల్ అధ్యక్షులు విక్రం జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు రణధీర్, భాస్కర్, వినయ్ కుమార్, ఎర్ర మహేందర్, కిరణ్, మేరీ, సుకన్య, తాళ్ల పెల్లి సుధాకర్, ఈర మహేందర్,గొర్రె మహేందర్ , జయరాం, సుజాత, సుగుణ, ఝాన్సీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని రాష్ట్రాల్లో ఎస్సి వర్గీకరణ అమలు చేయాలి



**ఆత్మకూరు తెలంగాణ ముచ్చట్లు :**

ఎస్సి వర్గీకరణ కొరకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిక్కరించకుండా మాదిగల పై చిత్తశుద్ధితో ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీ లో మంగళవారం ఎస్సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టిన సందర్బంగా బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో అన్ని గ్రామాల దళిత కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క చిత్రపటాలకు బాణాసంచాలు పేల్చి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం రమేష్ మాట్లాడుతు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సి వర్గీకరణ అమలు పరచలేదని ఎంతో సాహసంతో అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ బిల్లు పాస్ చేసి చట్టబద్దత కల్పించారని తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వనికి మాదిగల పై చిత్త శుద్ధి ఉంటె వెంటనే అన్ని రాష్ట్రాలలో ఎస్సి వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేసారు.అన్ని రాష్ట్రాల్లో ఎస్సి వర్గీకరణ అమలు పరిచి రిజర్వేషన్ పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వర్గీకరణ కోసం అమరులైన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,అన్ని కార్పొరేషన్ సబ్సిడీ లోన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ బీరం సుధాకర్ రెడ్డి,ఆత్మకూర్ మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు,పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మదాసి శ్రీధర్,గ్రామా పార్టీ అధ్యక్షుడు బయ్యా కుమార్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు,కిరిటీ,మాజీ జడ్పీటీసీ కక్కెర్ల రాజు రాధిక,మాజీ ఎంపీపీ రజినికర్,మాజీ ఎంపీటీసీ వరుణ్ గాంధీ,కటాక్షపూర్ గ్రామా అధ్యక్షుడు గాపూర్,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏరుకొండ రవీందర్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్,రాష్ట్ర యూవజన కాంగ్రెస్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి,చౌళ్లపల్లి మాజీ సర్పంచ్ కంచె రవికుమార్,బోరిగాం స్వామి,నీరుకుళ్ల గ్రామా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు,ముద్దం సాంబయ్య,కామారం గ్రామా పార్టీ అధ్యక్షులు లక్కర్సు కుమార్,ముద్దం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సబ్బండా వర్గాలకు మేలు



**చిన్నకోడూర్, తెలంగాణ ముచ్చటు:**

అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ వెనుకబడిన బీసీ కులాలకు కుల గణన చేసి తగిన రిజర్వేషన్ కల్పించి తగిన ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన మాటకు కట్టుబడి కుల గణన చేసి అసెంబ్లీలో బిల్లు ప్రెవేశపెట్టి ఆమోదం పొందేదుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కి, జిల్లా మంత్రులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో చిన్నకోడూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య పెద్ద ఎత్తున ధన్యవాదములు తెలుపుతూ వారి చిత్రపటలకు పాలాభిషేకం చేసారు ఈ సందర్బంగా మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సర్వే చేసి కోడి పిల్లల లెక్కలు సైతం రాసుకొని ఆ సర్వే వివరాలను కేసీఆర్ ఫామ్ హౌస్ లో దాచుకొని బీసీ లను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్‌ది అన్నారు. అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల సర్వే చేసి లెక్కలు తేల్చి బీసీలకు తగిన రిజర్వేషన్ కల్పిస్తే బీసీలకు న్యాయం జరిగి ప్రభుత్వనికి ఎక్కడ మంచి పేరు వస్తుందో అనే ఉద్దేశ్యం తో బీసీ సర్వే తప్పుల తడాకా అని గ్లోబల్స్ ప్రచారం చేస్తున్నారని అని మండిపడ్డారు గత పార్టీ కేసీఆర్ కుటుంబనికి బీసీల పై చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ అధ్యక్ష పదవి ఒక బీసీ బిడ్డకు ఇవ్వాలని డిమాండ్ చేసారు లేని పక్షం లో గత పార్టీ బీసీలను మోసం చేసినందుకు క్షేమపనా కోరాలన్నారు అదేవిధంగా అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పొందిన సందర్బంగా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రులకు బీసీల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఉప అధ్యక్షులు సందబోయిన పరశురాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి యూసఫ్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు నముండ్ల వినోద్, కాల్వ జగన్, నక్క రాజు, భాస్కర్, తాళ్లపల్లి రాజు, మండల తిరుపతి రెడ్డి,శ్రీకాంత్, అనిల్ ఎన్ ఎస్‌ఉడుత నాగరాజు, కుమార్ స్వామి, గొట్టపర్తి చందు, రాజు, పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు అందజేత

**ములుగు, తెలంగాణ ముచ్చట్లు :**

సరెండర్ - కమ్ - రిహాబిలిటేషన్‌లో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ ముందు మావోస్టులు లొంగిపోయారు. ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ నేషనల్ పార్క్ ఏరియా కమిటీకి చెందిన సభ్యురాలు అలువ స్వర్ణ ఆలియాస్ స్వర్ణక్క వయసు: 50 సంవత్సరాలు. పొట్టేరు (గామం, కలిమెల మండలం, మల్కాన్‌గిరి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం, మరియు పుల్సం పద్మ ఆలియాస్ ఊరే ఏగంగక్క, దివంగత కటకం సుధర్షన్ ఆలియాస్ ఆనంద్ (సెంట్రల్ కమిటీ సభ్యుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు) భార్య, వయస్సు: 52 సంవత్సరాలు, ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలం, తుపాకులగూడెం గ్రామంకు చెందిన వీరు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఎదుట లొంగిపోయారు. వీరికి ఎస్పీ ప్రభుత్వం తరఫున వారికి అందవలసిన రివార్డును అందజేశారు. వారిలో అలువ స్వర్ణ ఆలియాస్ స్వర్ణక్కకు 4,00,000/- విలువ కలిగిన డిడిని పుల్సం పద్మ ఆలియాస్ ఊరే ఏగంగక్కకు 5,00,000/- విలువ కలిగిన డిడిని అందజేశారు. వారికి భవిష్యత్తులో ఏ అవసరం కలిగిన ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని, సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు సిద్ధాంతంతో పనిచేస్తున్న సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన అందరూ ప్రభుత్వం యొక్క సరెండర్ కం రిహాబిలిటేషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాజంలో ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి జనజీవన స్రవంతిలో చేరాలని తెలిపారు.

# సోమేశ్వర రావు అంతిమయాత్రలో నేతలు





**సోమేశ్వర రావు అంతిమయాత్రలో పాల్గొన్న టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

**వర్ధన్నపేట,తెలంగాణ ముచ్చట్లు :**

అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి కుటుంబ సభ్యులను టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పరామర్శించారు.ఐనవోలు మండల కేంద్రానికి చెందిన ఎరుకల బుచ్చమ్మ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు బుధవారం మృతురాలి నివాసానికి చేరుకొని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.అదేవిదంగా మండలంలోని పంథిని గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బొంపెల్లి సోమేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**కాంగ్రెస్ నేతల పరామర్శ**

పంతిని మాజీ ఎంపీటిసి బోయినపల్లి సోమేశ్వర్ రావు మరణించిన సందర్భంగా పార్థివ శవానికి నివాళులు అర్పించిన వర్ధన్నపెట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఆధికార ప్రతినిధి, టిపిపిసి లీగల్ సెల్ వైఎస్ చైర్మెన్ నిమ్మని శేఖర్ రావు ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి తంపుల మోహన్,మాజీ ఎంపీసిలు సరిత శంకర్ రెడ్డి, కల్పన మధుకర్, అరుణ సదానందం, మౌనిక దేవేందర్, అనుషా అనిల్, మాజీ జెడ్‌పి కో అప్షన్ మెంబర్ ఉస్మాన్ అలీ మరియు కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు చిర్ర శ్రీనివాస్ గౌడ్, బండి మహేందర్ గౌడ్,సమ్మెట రాజు,జన్ను బిక్షపతి, దుపేల్లే కోమురయ్య, పాల్గొన్నారు,

# నాగ్‌పూర్ హింస వెనుక కుట్ర

**ముంబై, తెలంగాణ ముచ్చట్లు :**

మహారాష్ట్రలో ఔరంగాజేబు సమాధి వివాదం చినికి చినికి గాలివానగా మారింది. నాగ్‌పూర్‌లో ఇది అల్లర్లకు దారితీసింది. సోమవారం రాత్రి చెలరేగిన అల్లర్లలో 33 మందికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కీలక ప్రకటన చేశారు. అల్లర్ల వెనుక భారీ కుట్ర ఉందన్నారు. అల్లర్లలో ప్రమేయమున్న 50 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.మహారాష్ట్రలోని నాగ్‌పూర్ అత్యంత ప్రశాంతమైన నగరంగా పేరుంది. 1993 నుండి ఇక్కడ మతపరమైన అల్లర్లు జరగలేదు. నేడు అది హింసాకాండలో మండుతోంది. నాగ్‌పూర్ పోలీసులు ఈ సంఘటనను బాగా ప్లాన్ చేసిన కుట్రగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నప్పటికీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా ఈ వాస్తవాన్ని అంగీకరించి, దానికి సంబంధించిన ఆధారాలను కూడా అందించారు. ఈ సంఘటనకు అల్లర్లు ఇప్పటికే సన్నాహాలు చేశాయని ఆయన అన్నారు.ఛావా సినిమా తరువాత ఔరంగాజేబు అకృత్యాలు ప్రజలకు తెలిశాయని, శంభాజీ వీరత్వంపై జనం ప్రశంసలు కురిపిస్తున్నారని ఫడ్నవీస్ అన్నారు. ఇది తట్టుకోలేక కొన్ని అరాచక శక్తులు హింసను రెచ్చగొట్టాయన్నారు. 11 పోలీసు స్టేషన్ల పరిధిలో కర్ఫ్యూ కొనసాగుతున్నట్టు వెల్లడించారు. అల్లర్లలో ముగ్గురు డీసీపీలకు కూడా గాయాలైనట్టు తెలిపారు. అల్లర్లలో గాయపడ్డ డీసీసీతో ఫోన్లో వీడియోకాల్ మాట్లాడారు ఫడ్నవీస్. కాగా, ప్రజలు సంయమనం పాటించాలని సీఎం ఫడ్నవీస్ పిలుపునిచ్చారు. శాంతిని నెలకొల్పాలన్న ఆయన, మహారాష్ట్ర అభివృద్ధికి మారుపేరు అని, ఎన్నో పెట్టుబడులు ఇక్కడికి వస్తున్నాయి. సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సీఎం అన్నారు.అయితే నాగ్‌పూర్ హింసపై విపక్షాలు మహాయుతి సర్కార్‌ను నిలదీశాయి. సీఎం ఫడ్నవీస్ మహారాష్ట్రను మణిపూర్‌లా మార్చేశారని శివసేన ఉద్ధవ్ వర్గం నేత ఆదిత్యా ఠాక్రే ఆరోపించారు. హోంశాఖ కూడా ఫడ్నవీస్ దగ్గరే ఉందని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఫడ్నవీస్ రాజీనామా చేయాలని ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్ చేశారు. సీఎం సొంత నియోజకవర్గంలో హింస రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితికి అద్దం పడుతోందన్నారు సంజయ్ రౌత్. ఔరంగజేబు సమాధి చుట్టూ మహారాష్ట్రలో రాజకీయ, మతపరమైన వివాదాలు ఉద్రిక్తతలకు దారితీశాయి. నాగ్‌పూర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా హైటెన్షన్ వాతావరణం ఉంది.ఇదిలావుంటే, నాగ్‌పూర్ హింసను ప్రత్యక్షంగా చూసిన వారు మాట్లాడుతూ, అల్లర్లు పూర్తిగా సిద్ధమై వీధుల్లోకి ప్రవేశించి ఇళ్ళు, భవనాలు, దుకాణాలు, వాహనాలను రాళ్లతో రువ్వడం ద్వారా ధ్వంసం చేశాయని చెప్పారు. అది చాలా భయంకరమైన దృశ్యమని, ప్రజలు ఇప్పటికీ భయం నీడలోనే జీవిస్తున్నారని చెప్పారు. ఈ సంఘటన గురించి పెద్ద ప్రశ్న ఏమిటంటే 1993 తర్వాత ఇక్కడ అల్లర్లు జరగలేదు, మరి ఇంత పెద్ద గొడవ అకస్మాత్తుగా ఎలా జరిగింది? పరిస్థితి ఎలాతయారైందంటే, ఇప్పటికీ 11 చోట్ల కర్ఫ్యూ ఉంది. మహల్, హంసపురి ప్రాంతాలు ఉద్రిక్తంగా మారిపోయాయి. పోలీసుల సమాచారం ప్రకారం సోషల్ మీడియాలో ఒక పుకారు వ్యాపించింది. దీని తరువాత, వందలాది మంది అల్లరిమూకలు కొద్దిసేపటిలోనే అక్కడికి చేరుకున్నారు. ఈ అల్లరిమూకలు రాళ్ళు, కర్రలు, రాడ్లు, కత్తులు, ఈటెలు, హాకీ కర్రలతో వచ్చారు. ఈ అల్లర్లలో కొందరు కాలినడకన వచ్చారు. మరికొందరు నంబర్ ప్లేట్లు లేని బైక్‌లు, స్కూటర్లపై వచ్చారు. పరిస్థితిని చూస్తుంటే ఉద్రిక్తంగా మారుతుండటంతో పోలీసులు కర్ఫ్యూ విధించారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా దానిని సడలించలేకపోయారు. పుకార్లు వ్యాప్తి చేసే వారిని, అల్లర్లమూకలను గుర్తించడానికి పోలీసులు ఎలక్ట్రానిక్ నిఘాను ఉపయోగిస్తున్నారు.

# బీజేపీ పార్టీ నిర్ణయం తీసుకోలేని పరిస్థితి..?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

బీసీ రిజర్వేషన్ బిల్లు శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇక బీసీ రిజర్వేషన్లు పెరగనున్నాయి. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సంబంధింత బిల్లులకు చట్ట సభలు ఆమోద ముద్ర వేశాయి. అంటే ఇక నుంచి విద్యా సంస్థల్లో, ప్రభుత్వ నియామకాల్లో, అదే రీతిలో పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కనున్నాయి. ఇంతటితో పని పూర్తి అయినట్లు కాలేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోని చట్ట సభలు బిల్లుకు ఆమోద తెలిపి కేంద్రానికి పంపనుంది.దేశంలో రిజర్వేషన్ల పెంచాలన్నా, తగ్గించాలన్నా, ఆయా కులాల జాబితాను మార్చాలన్నా రాష్ట్రాలకు అధికారం లేదు. ఈ అంశం కేంద్ర జాబితాలోది. కేంద్రమే నిర్ణయం తీసుకోవాలి. ఇక చట్ట సభల ఆమోదం పొందిన ఈ రిజర్వేషన్ల పెంపు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఆ బిల్లును పార్లమెంట్ మూడింట రెండు వంతుల మెజార్టీతో ఆమోదించాలి. ఎందుకంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అలా మించితే రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ -9లో చేర్చాలి. ఈ రిజర్వేషన్లు బీసీలకు రిజర్వేషన్ పెంచి ఇస్తే ప్రస్తుతం ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10 శాతం కలుపుకుంటే మొత్తం 67 శాతానికి చేరుకుంటుంది. ఇది సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకం. అలా సవరణ చేయాలంటే అందుకు సరైన కారణాలు వెల్లడించారు. అందుకు తగిన గణాంక సమాచారం అందుబాటులో ఉంటే అప్పుడు తగిన కారణాలతో రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువగా పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. ఈ కారణలతోనే రేవంత్ సర్కార్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి లీగల్‌గా ఎదుర్కునే రీతిలో పటిష్టంగానే బీసీ గణన చేపట్టింది. సమగ్ర కుటుంబ సర్వే తర్వాతనే బీసీ లెక్కలను తెల్చి చెప్పింది. ఆ తర్వాత చట్టసభల్లో ఈ బిల్లులకు ఆమోద ముద్ర పడింది. ఇక ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బంతి కేంద్రం కోర్టులో పడేసింది. పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మద్దతు ఇస్తే రాజ్యాంగ సవరణ వీలవుతుంది. అప్పుడే రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి.కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే బీసీ గణన చేపడతామని చెప్పింది. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ముఖ్యనేత రాహూల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో ఇదే ప్రస్తావించారు. అందుకు అనుగుణంగా రేవంత్ సర్కార్ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే దేశవ్యాప్త కులగణన విషయంలో మోదీ సర్కార్ సానుకూలంగా స్పందిస్తుందా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ లెక్కలు అవసరం లేదన్న రీతిలో మోదీ నర్మగర్భంగా తన అభిప్రాయాన్ని వెళ్లడించారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు బిల్లుకు ఆమోద ముద్ర వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ఓ అస్త్రంగా మారనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించినందుకు మేం బీసీలకు మేలు చేసేలా రిజర్వేషన్లు పెంచామని, పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది చేసి చూపించామని చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అలా బీసీ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు దగ్గరయ్యే అవకాశం లేకపోలేదు. ఇలా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేలా మోదీ సర్కార్ తెలంగాణ బీసీ రిజర్వేన్ల పెంపు బిల్లుకు సానుకూలంగా స్పందిస్తుందా లేదా చూడాలి.తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుకూలంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే తేనె తుట్ట కదిపినట్లే. ఇదే రీతిలో అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంచాలన్న డిమాండ్లు వస్తాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఈ సమస్య ఎదురుకావచ్చు. ఒక వేళ ఈ రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి చర్చ లేకుండా పక్కన పెడితే బీసీ వ్యతిరేక పార్టీగా బీజేపికి తెలంగాణలోను, దేశవ్యాప్తంగా ముద్రపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి డిమాండ్లే ఏపీ నుంచి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చే అవకాశం ఉంది. వారిని కాదని కేంద్రంలో బలహీనంగా ఉన్న బీజేపీ పార్టీ నిర్లయం తీసుకోలేని పరిస్థితి. ఒక వేళ తీసుకుంటే ఆ సక్సెస్ తన ఖాతాలో పడుతుందా లేక మొదటి నుంచి బీసీ రాగం వినిపించిన కాంగ్రెస్ ఖాతాలో పడుతుందా అన్న డైలమా కమలనాథుల్లో లేకపోలేదు. రానున్న రోజుల్లో ఈ బీసీ ఉచ్చు నుంచి బీజేపీ ఎలా తప్పుకుంటుందో వేచి చూడాలి. అయితే తెలంగాణలోని రాజకీయ పార్టీలను తీసుకుని ప్రధానికి కలవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ రిజర్వేషన్ల బిల్లు ఎందాక ముందుకు సాగి ఆచరణలోకి వస్తుందో మాత్రం వేచి చూడాలి.



# ఐక్యరాజ్యసమితిలో హిందీకి మరింత ప్రాధాన్యం

**న్యూయార్క్, తెలంగాణ ముచ్చట్లు :**

ఐక్యరాజ్యసమితిలో హిందీ భాష వినియోగాన్ని ప్రోత్సహించే ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నదని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత భారతీయ రాయబారి కార్యాలయ ప్రధాన అధికారి పర్వతనేని హరీష్‌తో న్యూ యార్క్‌లోని ఆయన కార్యాలయంలో సమావే శయ్యారు. హిందీ వినియోగానికి సంబం ధించిన అనేక అంశాలను వీరిరువురు చర్చిం చారు. ఐక్యరాజ్య సమితి నుంచి హిందీలో వార్తలను ప్రసారం చేయడంతో పాటు హిందీ భాషను మరింత మందికి చేరువ చేసే ప్రాజెక్టును మరో 5సంవత్సరాల పాటు పొడిగించేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భారత్ ప్రతి ఏడాది ?13 కోట్లు అందజే స్తుందని, ప్రస్తుతం వెబ్‌సైట్ ద్వారా కొనసాగుతోన్న ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో ఒక ప్రత్యేక యాప్ ద్వారా మరింత బలోపేతం చేయాలని యోచన జరుగుతోందని తెలిపారు. ఆచార్య యార్లగడ్డ మాట్లా డుతూ.. విదేశాంగ మంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పేయి ఐక్య రాజ్య సమితిలో హిందీలో ప్రసంగించిన తొలి నేత అని, మాజీ ప్రధాని పి.వి. నరసింహా రావు కూడా హిందీలో ప్రసంగించారని గుర్తు చేశారు. అలాగే, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల సమయంలో వివిధ దేశాధి నేతలతో హిందీలోనే చర్చలు జరుపుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఐక్య రాజ్య సమితిలో అరబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్ భాషలు అధికార భాషలు గా ఉన్నాయని, హిందీని కూడా అధికార భాషగా గుర్తింపు పొందేలా చేయడం అటల్ బిహారీ వాజ్‌పేయి కలగా ఉందని లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు..

**కోవెలకుంట్ల.తెలంగాణ ముచ్చట్లు :**

గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆళ్లగడ్డ డిఎస్పి ఐ.ప్రమోద్ హెచ్చరించారు. మంగళ వారం మండలంలోని భీము నిపాడులో గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఆధిపత్యాల పో రులో గొడవలకు దిగి విలువైన ప్రాణాలను పోగొట్టు కుంటున్నారని వీటివలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.తమ కుటుంబాలలో పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్న వారు ఉన్నారని వారికి ఏదైనా ఉద్యో గం వచ్చినప్పుడు కచ్చితంగా పోలీసులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉంటుందని ఆ కుటుంబంలో ఎవరిపైన అయినా కేసులు ఉంటే సర్టిఫికెట్ ఇవ్వ దం కుదరదున్నారు. పోలీస్ కేసులు ఉంటే తమ పిల్లల భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీరు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవ చ్చునని, అలాగే నీకు బ్యాంకు నుండి లోన్ శాంక్షన్ అయిందని మీ ఫోన్‌కు ఓటిపి వస్తుంది చెప్పమని అడుగుతారు కనుక మీరు ఓటిపి వివరాలను వారికి తెలుపకూడదని చెప్పారు. అలా ఎవరైనా చెప్తే మీ బ్యాంకు అకౌంట్లో డబ్బులు ఖాళీ అవుతాయని అటువంటప్పుడు అప్రమత్తంగా ఉండి 1930కి ఫోన్ చేసి పోలీసులకు వివరాలు తెలిపితే సైబర్ నెరగాళ్ల అకౌంటును సీజ్ చేయడం జరుగుతుందని తద్వారా మీ డబ్బును మీ అకౌంట్లోకి జమ చేసే వీలు ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వేసవికాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతాయని ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేటప్పుడు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో సమాచారం ఇస్తే ఆ ఇంటిపై పోలీసుల నిఘా ఉంటుందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# ముందుకు సాగని చనాక, సదర్మాట్ పనులు

**అదిలాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

ఆదిలాబాద్ జిల్లాకు సరిహద్దులో ఉన్న పెన్ గంగా నదిపై బ్యారేజీని నిర్మించాలనే ఆలోచనతో గత ప్రభుత్వ హయాంలో 2016వ సంవత్సరంలో రూ.386 కోట్ల అంచనా వ్యయంతో కొరాట- చనాక బ్యారేజి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పదేండ్లుగా పనులు నెమ్మదిగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ బ్యారేజీ నిర్మాణ పనులు పూర్తి అయితే అదిలాబాద్ ఇంకా బోథ్ నియోజక వర్గాల్లో సుమారు 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని రైతులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ వారి ఆశలు అడిఆశలుగానే మిగిలిపోతున్నాయి. పదేండ్లు గడుస్తున్న పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. అధికారులు మాత్రం బ్యారేజీకు సంబంధించిన నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు కాగానే పనులను తిరిగి చేపడతాం అని స్పష్టం చేస్తున్నారు.చనాక బ్యారేజీ నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ ఇంక సాగు నీటి కాలువల నిర్మాణం పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in